సాక్షి 24|7

సంగారెడ్డి

మంగళవారం 29-8-2017

ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

- వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘటన
- మనస్తాపానికి గురై ఉరేసుకున్న విద్యార్థిని
- కళాశాల యాజమాన్యం, ఏఓ వేధింపులే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ

3లో



ప్రధాన వార్త మెయిన్‌లో..

పట్టణ గృహ నిర్మాణ పథకం కింద పేదలకు ఇళ్లు నిర్మిస్తామని 2009లో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ దరఖాస్తులు తీసుకుంది. సంగారెడ్డి, జహీరాబాద్, సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలో వందలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో చేపట్టిన ఈ పథకంలో లబ్ధిదారులు తమ వంతు వాటా డబ్బులు కూడా డీడీల రూపంలో చెల్లించారు. అయితే దరఖాస్తులు తీసుకుని ఎనిమిదేళ్లయినా నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు.

- సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి

- 2009లో ఐహెచ్ఎస్‌డీపీ దరఖాస్తుల స్వీకరణ
- మున్సిపాలిటీల్లో అర్ధంతరంగా ఆగిన నిర్మాణం
- సొంత ఇంటి కలనెరవేరక లబ్ధిదారుల ఆవేదన
- డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని వేడుకోలు




సంగారెడ్డిలో అర్ధంతరంగా నిలిచిన ఐహెచ్ ఎస్‌డీపీ గృహాలు

ఎదురుచూపులే!

సొంత ఇంటి కోసమే..

ఇళ్ల అద్దెలు, ఇళ్ల స్థలాల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. మాలాంటి వాళ్లకు సొంత ఇల్లు కట్టుకోవడం జీవిత కా లం కల. ప్రభుత్వ పరంగా ఇల్లు వస్తుందనే ఆశతో కష్టపడి డబ్బులు పోగేసి డీడీలు చెల్లించాం. ఎనిమిదేండ్లుగా పనులు ముందుకు సాగడం లేదు. ఎప్పుడు వచ్చి నా రేపు.. మాపు.. అంటూ ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు.



- విజయకళ, బ్రాహ్మణవాడ, సంగారెడ్డి

మున్సిపాలిటీల వారీగా వివరాలు

	సంగారెడ్డి	సదాశివపేట	జహీరాబాద్
మంజూరైన ఇళ్లు	432	96	800
ప్రాజెక్టు వ్యయం (రూ.కోట్లలో)	7.08	1.25	12.32
పూర్తయినవి	168	-	-
పురోగతిలో ఉన్నవి	-	-	428
ప్రారంభం కానివి	264	-	372

మున్సిపాలిటీల్లో పట్టణ గృహ నిర్మాణ పథకం (ఐహెచ్ఎస్‌డీపీ) కింద రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇళ్లు నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సంగారెడ్డిలో ఇంటి విలువ రూ.1.54 లక్షలుగా ప్రకటించిన ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వ వాటా రూ.64 వేలు, రాష్ట్రం వాటాగా రూ.41 వేలు భరిస్తామని ప్రకటించింది. ఎంపికయ్యే లబ్ధిదారు తన వంతు వాటాగా రూ.49 వేలు మూడు విడతల్లో చెల్లించాలని సూచించింది. మొదటి, రెండు

- మిగతా 2లో



పాలిటెక్నిక్ కళాశాల వద్ద మాట్లాడుతున్న కడియం శ్రీహరి

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

- రూ.325 కోట్లతో కొత్త కళాశాలలు, వసతిగృహాలు
- ప్రభుత్వ పాఠశాలలో 50 శాతం పెరిగిన ప్రవేశాలు
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

ప్రధాన వార్త మెయిన్‌లో.., 11లో

మాది రైతు ప్రభుత్వం



- రైతు సమస్యల పరిష్కారానికి సమన్వయ సమితులు
- వాటిల్లో మహిళలకు సభ్యత్వం
- ప్రతిభ ఉంటే పారిశ్రామిక వేత్తలు పరుగెత్తుకుని వస్తారు
- వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సింగూరుకు పోటెత్తుతున్న

వరద

పుల్‌కల్(అందోల్): సింగూరు ప్రాజెక్టుకు వరద నీరు పోటెత్తుతోంది. సోమవారం ఉదయం 6 గంటలకు ప్రాజెక్టు నీటిమట్టం 621.625 మీటర్లకు చేరింది. ఎగువ ప్రాంతం నుంచి 7,093 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని ప్రాజెక్టు అధికారి బాలగణేశ్ తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 20.025 టీఎంసీల నీటిమట్టం ఉందన్నారు. మరో రెండు రోజుల్లో మరింత ఇన్‌ఫ్లో వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే నాలుగు రోజుల నుంచి రెండు టీఎంసీల నీరు ఎగువప్రాంతం నుంచి వచ్చిందని, వారం రోజుల్లో మరో ఐదు టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉందన్నారు.

ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే..

స్థానిక ఎమ్మెల్యే పి.బాబూమోహన్ సోమవారం సింగూరు ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డిప్యూటీ ఇంజినీర్ బాలగణేశ్‌ను ఇన్‌ఫ్లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసారి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉందని, గతేడాదిలాగే దిగువకు నీటిని విడుదల చేసే అవకాశాలు ఎకువగా ఉన్నాయని వివరించారు.



సింగూరు వద్ద ఎమ్మెల్యే బాబూమోహన్

ఘాటెక్కిన ఉల్లి



సదాశివపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మకానికి తీసుకువచ్చిన ఉల్లిగడ్డ

ప్రస్తుతం కిలో రూ.40

- సామాన్యులకు కన్నీరు
- నిరుపేదలకు పెనుభారం

పేద మధ్యతరగతి ప్రజలు ఉల్లి ధరకు అల్లాడి పోతున్నారు. పెరుగుతున్న ధరలను చూసి మహిళలు, చిరు వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు కూరగాయల ధరలు వినియోగదారులను ఉక్కిరి బిక్కిరి చేయగా.. ప్రస్తుతం

- మిగతా 2లో

ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు. కానీ తినకముందే ఉల్లి సామాన్యులను కన్నీరు పెట్టిస్తోంది. సామాన్యులకు అందుబాటులో ఉన్న ఉల్లి నేడు.. మళ్లీ లొల్లి చేయడం మొదలు పెట్టింది. దీంతో ఉల్లిని కొన్నా, కోసినా కన్నీరు మాత్రం తప్పడం లేదు. హోల్‌సేల్ మార్కెట్‌లో సరుకు కొరత ఏర్పడింది, దీంతో ఒక్కసారిగా ఉల్లిధర పెరిగిపోయింది. పేదలకు, సామాన్యులకు అందుబాటులో లేకుండా ధర పెరగడంతో ప్రజలు సతమతమవుతున్నారు.

- సదాశివపేట

ఐదుగురు నిందితులకు 18 నెలల సాధారణ జైలు

సదాశివపేట: పాతకక్షలతో వ్యక్తిపై దాడి చేసి గొడ్డలితో తలపై నరికి గాయపర్చిన ఐదుగురు వ్యక్తులపై నేరం రుజువు కావడంతో 18 నెలల సాధారణ జైలుశిక్ష విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీశ్యామ్‌శ్రీ సోమవారం తీర్పు చెప్పారని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని ఏటిగడ్డసంఘం గ్రామానికి చెందిన బాబయ్య 2014 జనవరి 29న ఉదయం 8 గంటల సమయంలో తన ఇంటి వద్ద నుంచి తన కూతురు ఇంటికి వెళుతుండగా పాతకక్షలు మనసులోపెట్టుకుని దాయాదులూ వద్దె నగేష్, ఆంజనేయులు, వెంకటేష్, సీహెచ్.ఆంజనేయులు, వద్దె వెంకటరాములు బాబయ్యపై దాడిచేసి తలపై గొడ్డలితో నరికి తీవ్రంగా గాయపర్చారు. వద్దె నర్సింలు ఫిర్యాదుతో అప్పటి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌నాయుడు కేసు నమోదు చేశారు, సోమవారం కోర్టులో ఐదుగురిపై నేరం రుజువు కావడంతో అసిస్టెంట్ సెషన్ జడ్జి శ్రీశ్యామ్‌శ్రీ ఐదుగురు నిందితులకు 18 నెలల సాధారణ జైలుశిక్ష విధించారని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఉమ్మడి జిల్లా రైతు సమన్వయ సమితి ఇన్‌చార్జిగా హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సమన్వయ సమితిలను ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందులో భాగంగా సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు ఇన్‌చార్జిగా హరీశ్‌రావును నియమించారు.

ఘాటెక్కిన ఉల్లి

▸మొదటిపేజీ తరువాయి

ఉల్లిగడ్డ ధర మళ్లీ ఘాటెక్కింది. రోజు వారీ కూరల్లో ఉల్లి వినియోగం అనివార్యం కావడంతో పెరిగిన ధరతో కొనుగోలు చేయక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. రెక్కాడితేగాని డొక్కాడని శ్రమజీవులు, మధ్య తరగతి ప్రజలకు పెను భారం అయింది. ప్రజలు పొదుపుగా వాడుకుంటున్నారు. నిరుడు ఉల్లిపాయలకు కొరత ఏర్పడినందువల్ల ప్రభుత్వ సబ్సిడీపై సంగారెడ్డి రైతుబజార్‌లో ఉల్లిగడ్డను విక్రయించినందువల్ల సజావుగా గడిచింది. ఈ ఏడాది మళ్లీ ఉల్లి కొరత సమస్య ఎదురైంది. దీన్ని అధిగమించేందుకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఉల్లి ధరకు ప్రభుత్వ రాయితీ ప్రకటిస్తే ఇబ్బందులు ఉండవని

ఆనందంలో ఉల్లి రైతులు..

గత డిసెంబర్-జనవరి మాసాల్లో వేసిన ఉల్లిగడ్డ మార్చి, ఏప్రిల్ మాసంలో ఉల్లి పంట చేతికి వచ్చింది. అప్పుడు మార్కెట్‌లో క్వింటాలు రూ.600 పలికింది, అడ్డికి పావుసేరు అమ్ముకున్నారు. 60 నుంచి 75 శాతం ఉల్లిగడ్డను అప్పుడే రైతులు తక్కువ ధరకు డబ్బుల అవసరం మేరకు అమ్ముకున్నారు. ధర ఎక్కువైనప్పుడు అమ్ముకుందామని మిగతా 25 శాతం ఉల్లిగడ్డను నిల్వ ఉంచుకున్నారు. ప్రస్తుతం సదాశివపేట వ్యవసాయ మార్కెట్‌కు వికారాబాద్ జిల్లాలోని మోమిన్‌పేట, మర్పల్లి మండలాలతోపాటు సంగారెడ్డి జిల్లాలోని మునిపల్లి, ఝరాసంగం, పుల్‌కల్, సదాశివపేట, కొండాపూర్, సంగారెడ్డి, కంది మండలాల నుంచి ఉల్లిని విక్రయించేందుకు రైతులు తీసుకొస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌యార్డులో క్వింటాలు ఉల్లిగడ్డ మొదటి రకం రూ.2,400, రెండో రకం రూ.1,700, మూడో రకం రూ.1,000 అమ్ముడుపోతోంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు,

కొనుగోలుదారులకు పెనుభారం..

ఉల్లిగడ్డ ధర అమాంతం పెరగడంతో వినియోగదారులకు పెనుభారం పడింది, ఇంతవరకు కిలో రూ.15 నుంచి రూ.20 వరకు ఉండగా.. ప్రస్తుతం మార్కెట్‌లో ఉల్లి కిలో రూ.40 కి పెరిగింది. ప్రభుత్వం తక్కువ ధరకు ఉల్లిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. సదాశివపేట మార్కెట్ యార్డులో తాము కిలో రూ.24కి పైగా ధర చెల్లించి చ్చుకుంటున్నామని వ్యాపారులు చెబుతున్నారు.

గిరాకీ చాలా తగ్గింది..



ఉల్లి ధరలు పెరగడంతో వల్ల రోజు వారీగా ఉల్లి పాయల బస్తాలను తెప్పుకుంటున్నాం. ధర అమాంతం పెరగడంతో వినియోగదారులు వాడకం తగ్గించారు. నేను ప్రతి బుధవారం 20 బస్తాలను అమ్మేవాడిని. ప్రస్తుతం 6 బస్తాలు మాత్రమే అమ్ముతున్నారు. రేటు తగ్గే అవకాశాలు ఉన్నాయని కొందరు పెరిగే అవకాశాలు ఉన్నాయని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి నిత్యావసర వస్తువు కావడంతో ధర తగ్గితే అందరికీ మంచిదే..

– భాజా, ఉల్లి వ్యాపారి, సదాశివపేట

ధర పెరగడం ఆనందమే..



ప్రస్తుతం మార్కెట్‌లో ఉల్లి ధరలు ఊపు మీద ఉండడంతో ఉల్లి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేను ఎకరం భూమిలో ఉల్లిపంటను పండించా. ప్రస్తుతం ధర పెరగడం లాభమే. రూ.30 వేల నుంచి రూ.40 వేల పెట్టుబడితో ఎకరా భూమిలో 80 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉల్లికి మంచి ధర ఉండడంతో నాకు సంతోషంగా ఉంది. క్వింటాలుకు రూ.2,400లు ధర వచ్చింది.

– లక్ష్మణ్‌కుమార్, నర్సాపూర్, మర్పల్లి మండలం

ధరలను నియంత్రించాలి



ఉల్లి ధర పెరగడం వల్ల మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఉల్లి గడ్డ ప్రతి ఇంటిలో నిత్యావసర వస్తువు. ఉల్లి లేనిదే కూర తినలేం. అందుకని ఎక్కువ ధర వెచ్చించి ఉల్లిని కొనలేని పరిస్థితి. ఉల్లి ధరను ప్రభుత్వం నియంత్రించాలి. లేదంటే సబ్సిడీపై ఉల్లిగడ్డను అందజేయాలి.

– అనిత, గృహిణి, సదాశివపేట

ఎదురుచూపులే..!



సదాశివపేటలో ఏళ్ల తరబడి పిల్లర్ల స్థాయిలోనే..

▸మొదటిపేజీ తరువాయి

విడతల్లో రూ.16 వేలు, మూడో విడతలో రూ.17 వేల చొప్పున డీడీల రూపంలో చెల్లించాలని గృహ నిర్మాణశాఖ ఆదేశించింది. మున్సిపాలిటీల్లోని పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. జీ-ప్లస్ 2 పద్ధతిలో నిర్మించనున్న ఇంటి యూనిట్ విలువలో కేవలం రూ.41 వేలు మాత్రమే చెల్లించాల్సి ఉండడంతో అనేక మంది ముందుకొచ్చారు. మొదటి కిస్తును 2009 ఆగస్టు 24, రెండో కిస్తుకు 2009 అక్టోబర్ 31, మూడో కిస్తుకు 2009 డిసెంబర్ 31వ తేదీని గడువుగా నిర్దేశించారు. అధికారులు సూచించిన విధంగా లబ్ధిదారు వాటా డబ్బును డీడీల రూపంలో కొందరు రెండు విడతలు, మరికొందరు మూడు విడతల్లో చెల్లించారు. ఇందుకు సంబంధించి సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబరు 374/1లో నిర్మాణ పనులు ప్రారంభించారు. సదాశివపేటలో సిద్దాపూర్ కాలనీ, జహీరాబాద్‌లో బూచినెల్లి సమీపంలో ఇళ్ల నిర్మాణం కోసం స్థలాన్ని కూడా ఎంపిక చేశారు. సదాశివపేట మున్సిపాలిటీలో యూనిట్ వ్యయాన్ని రూ.రూ.1.31 లక్షలు, జహీరాబాద్‌లో రూ.73 వేలుగా నిర్ణయించారు. అయితే మూడు మున్సిపాలిటీల పరిధిలో ఎక్కడా ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు.

సంగారెడ్డిలో 188 ఇళ్లు..

అయితే ఏండ్ల కొద్దీ ఎదురు చూసినా నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో.. అసంపూర్తిగా ఉండగానే సంగారెడ్డిలో 188 లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. మొత్తం 20 బ్లాకులుగా విభజించి పనులు ప్రారంభించగా.. ఏ ఒక్క బ్లాకులోనూ పనులు పూర్తి కాలేదు. ఇళ్లను స్వాధీనం చేసుకున్న వారు తాగు నీరు, డ్రైనేజీ వంటి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. సదాశివపేట, జహీరాబాద్‌లో పునాది స్థాయిలో కొన్ని, పిల్లర్ల స్థాయిలో కొన్ని నిర్మాణాలు జరిగి పనులు ఆగిపోయాయి. దీంతో 2011 నుంచి ఇప్పటి వరకు పనులు అంగుళం కూడా ముందుకు సాగడం లేదు. రాష్ట్ర విభజన, జిల్లాల పునర్విభజన నేపథ్యంలో గృహ నిర్మాణాల విషయంలో ప్రభుత్వ ప్రాధాన్యతలు మారిపోయాయి. జిల్లా స్థాయిలో గృహ నిర్మాణ సంస్థను రద్దు చేయడంతో అధికారులు, సిబ్బంది ఇతర శాఖల్లోకి బదిలీ అయ్యారు. ప్రస్తుతం జిల్లా పంచాయతీ అధికారి ఇన్‌చార్జిగా కేవలం ఇద్దరు సిబ్బందితో గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం ఒకే గదికి పరిమితమైంది. తమ భవితవ్యం తేల్చాలంటూ లబ్ధిదారులు కలెక్టర్ మొదలుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పరిష్కారం దిశగా అధికారులు ఎలాంటి చొరవ చూపకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

నిధులు బూడిదలో పోసినట్లే..

జహీరాబాద్, సదాశివపేటతోపాటు సంగారెడ్డిలోని 2,3,4,6 బ్లాకులను గృహ నిర్మాణ సంస్థ నిర్మించాల్సి ఉంది. సంగారెడ్డిలో నాలుగు బ్లాక్‌లు మినహా.. మిగతా బ్లాకల నిర్మాణ పనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించారు. సంగారెడ్డిలో రూ.4.50 కోట్లు, సదాశివపేటలో రూ.17.61 లక్షలు ఖర్చు చేసినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అయితే ఏళ్ల తరబడి పనులు నిలిచిపోవడం, ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో కోట్లాది రూపాయలు బూడిద పాలైనట్లు కనిపిస్తోంది.

కాళ్లరిగేలా తిరుగుతున్నాం..



సొంత ఇంటి మీద ఆశతో ప్రభుత్వానికి డబ్బులు కట్టి.. సొంత ఇంటి కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నాం. ఏండ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. మా సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదు. కలెక్టర్‌ను కూడా చాలాసార్లు కలిసినా.. పరిష్కారం దొరకడం లేదు.

– ప్రభాకర్, భవానీమందిర్, సంగారెడ్డి

పట్టించుకోవడం లేదు..



సొంత ఇంటి మీద ఆశతో డబ్బులు చెల్లించి ఏండ్లు గడుస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. కొందరు నిర్మాణం పూర్తి కాకుండానే వెళ్లడంతో వారికి కొంతైనా న్యాయం జరిగింది. మా గోడును పట్టించుకుని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో మాకు ప్రాధాన్యత ఇవ్వాలి. జీవితాలతో ఆడుకోవడం మానేయండి.

– మంగళబాయి, ప్రశాంత్‌నగర్, సంగారెడ్డి

ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

- వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘటన
- కళాశాల నచ్చక..
- మనస్థాపానికి గురై ఉరేసుకున్న విద్యార్థిని
- కళాశాల యాజమాన్యం, ఏఓ వేధింపులే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ

హత్నూర(సంగారెడ్డి):



సహస్ర మృతదేహం

వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హాస్టల్‌లోని తన గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం తుర్కల ఖానపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసుల కథనం ప్రకారం... నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి గ్రామానికి చెందిన అనకాపల్లి రాజశేఖర్, అరబిందా దంపతుల కుతూరు సహస్ర(17)ను రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో 2016లో చేర్పించారు. ప్రస్తుతం సహస్ర ద్వితీయ సంవత్సరం చదువుతోంది. కొద్ది నెలల నుంచి కళాశాలలో సీనియర్ విద్యార్థినులు తనను తరచూ ఇబ్బందులు పెడుతున్నారని సహస్ర తండ్రి రాజశేఖర్‌కు చెప్పింది. ఈ కళాశాల నచ్చడం లేదని పేర్కొంది. దీంతో 15 రోజుల క్రితం రాజశేఖర్ కళాశాల ఏఓ భిక్షపతితో మాట్లాడారు. హాస్టల్‌లో కనీసం మహిళా వార్డెన్ లేకపోవడంతో తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో విద్యార్థిని సహస్ర ఆదివారం అర్ధరాత్రి తన గదిలోని ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇదే గదిలో ఉంటున్న తోటి విద్యార్థిని స్రవంతి ఫ్యాన్‌కు వేలాడుతున్న సహస్రను చూసి కేకలు వేసింది. గదిలోని విద్యార్థులు లేచి ఒక్కసారిగా అరుపులు, కేకలు పెట్టారు. పక్క గదుల్లోని విద్యార్థులు వచ్చి సహస్రను బతికించే ప్రయత్నం చేశారు. ఫ్యాన్‌కు వేలాడుతున్న విద్యార్థినిని కిందికి దింపారు. అప్పటికే సహస్ర మృతి చెందింది. వెంటనే ఏఓ భిక్షపతికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఏఓ వెంటనే హాస్టల్‌కు వచ్చి పరిశీలించి... యాజమన్యానికి తెలిపారు. విద్యార్థిని తండ్రి రాజశేఖర్‌కు రాత్రి ఏఓ ఫోన్ చేసి ×మీ కూతురు ఆత్మహత్య చేసుకుంది₹అని సమాచారం ఇచ్చారు. మృతురాలి కుటుంబీకులు ఒక్కసారిగా కన్నీరుమున్నీరయ్యారు. కల్వకుర్తి నుంచి తల్లిదండ్రులు, బంధువులు సోమవారం ఉదయం కళాశాల వద్దకు చేరుకున్నారు. ఒక్కగానొక్క కూతురు సహస్ర మృతి చెందడాన్ని చూసి బోరున విలపించారు. సమాచారం అందుకున్న జిన్నారం సీఐ శ్యామల వెంకటేశం, ఎస్‌ఐ రాజేష్‌నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సహస్ర మృతదేహం వద్ద సూసైడ్ నోట్ లభించింది. ×ఈ కళాశాల నచ్చడం లేదు. నేను కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునే స్నేహితులు లేరు. ఈ కాలేజీ నుంచి బయటకు వెళ్తుదామంటే... ఫ్యామిలీ ఇబ్బందులు.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్న. వీలైతే నన్ను క్షమించండి. తమ్ముడిని బాగా చూసుకోండి. వాడిని మాత్రం హాస్టల్‌లో వేయకండి₹ అంటూ సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు తెలిపారు. కళాశాల యాజమాన్యం, ఏఓ భిక్షపతి వేధింపులే తన కుతూరు ఆత్మహత్యకు కారణమని మృతురాలి తండ్రి అనకాపల్లి రాజశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటేశం తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ



ఢిల్లీలోజరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో మహిషాసురమర్దినిగా సహస్ర(ఫైల్)

భరతనాట్యంలో దిట్ట..

ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని సహస్ర కూచిపూడి, భరతనాట్యంలో మంచి ప్రవీణ్యం ప్రదర్శించేది. 2007 కల్వకుర్తిలో స్వర్ణభారతి కళానిలయం ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శించింది. గత సంవత్సరం హైదరాబాద్‌లో వందేమాతరం పౌండేషన్, కౌన్సిల్ బార్ గ్రీవెన్స్ వెరిల్స్ నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాల్లో సహస్ర పాల్గొంది. గత ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో అంతర్జాతీయ సైన్స్‌ఫెయిర్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిషాసురమర్దినిగా చక్కటి ప్రతిభను కనబర్చిన విద్యార్థిని సహస్రను ప్రముఖులు అభినందించారు.

యాజమాన్యమే కారణం..



కళాశాల యాజమాన్యం, ఏఓ భిక్షపతి పెట్టిన ఇబ్బందులను భరించలేక మనస్థాపంతో నా కూతురు ఆత్మహత్య చేసుకుంది. సీనియర్ విద్యార్థినులు నా కుతూరును వేధించారు. యాజమన్యం పట్టించుకోలేదు. ఏఓ భిక్షపతి నా కుతూరును వేధించడంతోనే ఆత్మహత్య చేసుకుంది. నా కుతూరు ఆత్మహత్యకు కారణమైన కళాశాల యాజమాన్యం, ఏఓ భిక్షపతిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి.

– రాజశేఖర్, మృతురాలి తండ్రి

చదవలేకనే.. ఆత్మహత్య

ఇంటి సమస్యలతో పాటు చదువుపై ఇష్టం లేక మనస్థాపానికి గురై క్షణికావేశంలోనే సహస్ర ఆత్మహత్య చేసుకోవచ్చు. యాజమాన్యంగానీ, నేనుగానీ, విద్యార్థినులుగానీ ఎలాంటి ఇబ్బందులు పెట్టలేదు. కళాశాలలో ఉండటం ఇష్టం లేదని, ఇంటికి వెళ్తుతానని సహస్ర తోటి విద్యార్థులతో చెప్పేదట. బాగా చదువుకోవాలని తండ్రి రాజశేఖర్ నచ్చజెప్పి 10 రోజుల క్రితం కళాశాలలో సహస్రను వదిలివెళ్లారు.

– భిక్షపతి, ఏఓ

కలకలం

- కళాశాలలో నాలుగు నెలల క్రితం ఓ విద్యార్థిని ఆత్మహత్యా యత్నం
- తాజాగా మరో విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య
- ర్యాగింగ్‌గా..? లేక ఇతర ఇబ్బందులా..
- భయాందోళన చెందుతున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలం తుర్కల ఖానపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కళాశాలలో వరుస సంఘటనలు కలకలం రేపుతున్నాయి. నిజామాబాద్ జిల్లా వర్నికి చెందిన శిరీష ఈ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గత ఏప్రిల్ 24వ తేదీన కళాశాలలో ఓ విద్యార్థిని డబ్బులను ఎవరో దొంగలించారు. ఈ విషయంలో కళాశాల హెచ్‌ఓడీ యాకూబ్, ఏఓ భిక్షపతి 25వ తేదీన శిరీషను మందలించారు. వారి వేధింపులను భరించలేక ఏప్రిల్ 27న తన కుతూరు శిరీష భవనం పైనుంచి దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటంతో ఆమె కాలు విరిగిందని, కళాశాల యాజమాన్యం పట్టించుకోవడం లేదని తండ్రి సాయిబాబా, కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన పోలీసులు యాకూబ్, భిక్షపతిపై కేసు నమోదు చేసి అప్పట్లో వారిని కోర్టుకు రిమాండ్ చేశారు. శిరీష సంఘటన మరువకముందే ఇదే కళాశాలలో తాజాగా నాగల్ కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సహస్ర(17) ఆదివారం అర్ధరాత్రి హాస్టల్‌లోని తన గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వరుస సంఘటనలతో ఇటు విద్యార్థినులు, తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ×అసలు కళాశాలలో విద్యార్థినులు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారు? విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కళాశాల యాజమాన్యం ఎందుకు పట్టించుకోవడం లేదు? అని విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. సీనియర్లు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేస్తున్నారని సహస్ర తండ్రి బహిరంగంగానే ఆరోపించారు. యాజమాన్యం పర్యవేక్షణ లేకపోవడంతోనే విద్యార్థినులు ఇబ్బందులకు గురవుతున్నారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. భవిష్యత్‌తో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం

పెద్దమ్మగుడిలో చోరీ

దుబ్బాక: దుబ్బాక మండలం ఆకారం పెద్దమ్మగుడిలో ఆదివారం రాత్రి చోరి జరిగింది. రోజుమాదిరిగా సోమవారం ఉదయం పూజ కార్యక్రమాలు నిర్వహించడానికి వెళ్లిన భక్తులకు పగుల కొట్టిన గుడి తలుపులు, గల్లా పెట్టె కనిపించాయి. దేవాలయ గల్లా పెట్టెలోని రూ.15 వేల నగదు, పుస్తెమెట్టెలు, రూ.25 వేల విలువైన మైక్ సెట్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. పెద్దమ్మగుడిలో జరిగిన చోరీ విషయంపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



చోరీ జరిగిన ఆకారం పెద్దగుడి

గుట్కాల స్వాధీనం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి మండల కేంద్రంలో కత్తి రమేష్ ఇంట్లో దాడి చేసి రూ.57,300 విలువ చేసే వివిధ రకాల గుట్కాలను స్వాధీనం చేసుకుని నిందుతుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ అబిలాష్ తెలిపారు. ఆదివారం రాత్రి కత్తి రమేష్ ఇంటిలో సోదాలు నిర్వహించామన్నారు. మాదురి టోబాకో, త్రిబుల్ ఎక్స్ 12 వందల ప్యాకెట్లు, సాగర్ 2,210 ప్యాకెట్లు, అంబార్ 2,425 ప్యాకెట్లు లభించినట్లు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని కత్తి రమేష్‌ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సుధాకర్, నాగరాజు, మోహన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



గుట్కాలతో నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని మల్లెంపేట గ్రామంలో సోమవారం ఉదయం విద్యుత్‌షాక్‌కు గురై రైతు కుర్మదేవయ్య(60) మృతి చెందాడు. మల్లంపేటకు చెందిన రైతు కుర్మదేవయ్య గడ్డి కోసేందుకు వెళ్లి మోటారు ఆపాలని స్టార్టర్ వద్దకు వెళ్లాడు. విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
26.0°/23.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు:

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. భక్తులు మల్లికార్జునస్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

ఆలయంలో మంగళవారం గదుల సమాచారం:
రూ.300 గదులు 87 ఖాళీగా ఉన్నాయి,
రూ.600 గదులు 32 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి
ఎం.పోచయ్య ఫోన్: 9553783488.





జీవనియంత్రణ పద్ధతులు..

తెగుళ్ల నివారణ

వాతావరణ కాలుష్యానికి చెక్
ఆరోగ్యకరమైన పంటలకు సోపానం
గజ్వేల్ వ్యవసాయాధికారి ప్రవీణ్
(సెల్: 72888 94470) సలహాలు, సూచనలు

గజ్వేల్: రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు విచక్షణారహితంగా వాడటం వల్ల దుష్ఫలితాలు కలుగుతున్నాయి. పురుగులు, తెగుళ్ల రోగ నిరోధకశక్తిని పెంచుకొని ఏ మందులకు లొంగకుండా.. సమస్య జటిలమవుతోంది. ఈ తరుణంలో రైతులు జీవనియంత్రణ పద్ధతులు పాటిస్తే మంచి ఫలితాలను పొందవచ్చని గజ్వేల్ వ్యవసాయాధికారి ప్రవీణ్ చెబుతున్నారు. ఈ పద్ధతుల వల్ల వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకొని లాభసాటిగా మార్చుకోవచ్చని వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం పలుచోట్ల జీవనియంత్రణ ప్రయోగశాలలను ప్రారంభించిందని చెప్పారు. వీటి ద్వారా ట్రైకోడెర్మా విరిడి, సుడోమోనాస్‌ను తయారు చేసిన రైతులకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రైకోడెర్మా విరిడి వాడకం, దీంతో కలిగే ప్రయోజనాలను వివరించారు.



వ్యవసాయ శాఖ సరఫరా చేస్తున్న 'ట్రైకోడెర్మావిరిడి' ప్యాకెట్లు..

ట్రైకోడెర్మా విరిడి..

మనం పండించే వివిధ పంటలను వేరుకుళ్లు, మాగుడు తెగులు, ఎండు తెగులు, ఆశించి విపరీత నష్టాన్ని కలుగజేస్తున్నాయి. పంట భూముల్లో అనేక శిలింధ్రాలుంటాయి. వీటిలో స్క్లీరోషియం, ఫిథియం, ఫైటోఫ్తరా, ఫుజేరియం, పైరికులేరియం వంటివి మొక్కలకు తెగుళ్లను ఆశించేలా చేసి నష్టాన్ని కలుగజేస్తున్నాయి. వీటిని నాశనం చేయడంలో ట్రైకోడెర్మా విరిడి బాగా పనిచేస్తుంది. ఇది భూమిలో అతి త్వరగా వృద్ధి చెందుతుంది. దీనికి ఆమ్ల నేలలు, తటస్థ నేలలు అనుకూలం. వేరుశనగ, పప్పుధాన్యపు పైర్లు, కురగాయలు, పత్తి, నిమ్మ, కొబ్బరి, అరటి, పొగాకు, మిరప మొదలైన పంటలకు తీవ్రంగా నష్టం కలిగించే వేరుకుళ్లు, కాండం కుళ్లు, మాగుడు తెగులు, ఎండుతెగులు నివారణకు ఉపయోగపడుతుంది. దీన్ని వాడినపుడు వేరుచుట్టూ ఒక రక్షణ కవచం ఏర్పడి రక్షణ కవచం ఏర్పడుతుంది. ఇది విత్తనశుద్ధి చేయడానికి, సేంద్రియ ఎరువులతో కలిపి నేలలో వేయడానికి పనికి వస్తుంది. ట్రైకోడెర్మా విరిడిని పురుగు మందులతో కలిసి వాడకపోడం శ్రేయస్కరం.

తెగుళ్ల నివారణ ఇలా..

కాండం తెగులు: టమాట, వేరుశనగలో వచ్చే కాండం తెగులు నివారణకు దీన్ని విత్తశుద్ధి ద్వారా గానీ సాళ్లల్లో వేసే విధానంలో వాడవచ్చు.

విత్తనకుళ్లు: కురగాయలు, పొగాకు పంటలకు ఆశించే విత్తనకుళ్లు, వడల తెగులుకు విత్తనశుద్ధి ద్వారా గానీ మట్టితో కలిపే విధానంలో వాడవచ్చు.

కుళ్లు తెగులు: శనగ, కంది, పత్తి, టమాట పంటల్లో ఆశించి ఈ తెగులు నివారణకు విత్తనశుద్ధి ద్వారా గానీ మట్టితో కలపడంతో ద్వారా నివారించవచ్చు.

వేరుకుళ్లు: శనగ, పత్తి, టమాట పంటల్లో ఆశించి విత్తనశుద్ధి ద్వారా గానీ నేలల్లో వేయడం పద్ధతుల ద్వారా నివారించవచ్చు.

ఎర్రకుళ్లు: చెరుకు పంటలో ఆశించే ఈ తెగులు నివారణకు చెరుకు గడముక్కలను ముంచడం ద్వారా నివారించవచ్చు.

విత్తనశుద్ధి పద్ధతి: కిలో విత్తనానికి 8–10 గ్రాముల పొడి మందు సరిపోతుంది. 500 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి పొడిని 100 లీటర్ల నీటితో కలిపి ఉపయోగించుకోవాలి.

భూమిలో వేసే విధానం:

ఎకరాకు 2–3 కిలోలు దుక్కిలో వేయాలి. ట్రైకోడెర్మా విరిడి కిలో, వేపపిండి 10 కిలోలు, పశువుల ఎరువు 90 కిలోలను మిశ్రమంగా చేసి కావాల్సినంత తేమను అందించి వారంరోజులపాటు నీడలో ఉంచిన తర్వాత దుక్కిలో వేసుకోవాలి.

మోతాదు:

వేరుశనగ, పత్తి, పొద్దుతిరుగుడు, అపరాలు, పొగాకు, తమలపాకు, వంగ, బెండ, ఉల్లి, బంగాళదుంప, మిరప, పుచ్చ, వరి పంటలకు సంబంధించి కిలో విత్తనానికి 8–10 గ్రాములు వేస్తే సరిపోతుంది. చెరుకు, అల్లం, పసుపు పంటలకు సంబంధించి ఎకరాకు 500 గ్రాములతో విత్తనశుద్ధి చేస్తే సరిపోతుంది. 2–3 కిలోలు దుక్కిలో వేయాల్సి ఉంటుంది. కొబ్బరికి సంబంధించి మొక్కనాటినప్పుడు దాని వద్ద 25–50 గ్రాములు వేయాల్సి ఉంటుంది. ప్రతి ఆరు నెలలకోసారి మొక్కకు 50–70 గ్రాములు వేస్తే మంచి ఫలితాలుంటాయి. నిమ్మ, నారింజ తోటలకు సంబంధించి మొక్కనాటేటప్పుడు 10 గ్రాములు, ప్రతి ఆరు నెలలకోసారి 20–30 గ్రాములు మొక్క మొదళ్ల వద్ద వేయాల్సి ఉంటుంది.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	125	145

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు





సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వెనుక ఉన్న ప్రధాన మురుగు కాలువకు పైకప్పు లేదు. దీంతో మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. పశువులు కాలువలో పడుతున్నాయి. కాలనీ పరిధి లోని చెత్తను కాలువ వద్ద వేయడంతో వర్షానికి దుర్గంధం వెద జల్లుతోంది. అధికారులు చర్యలు చేపట్టాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

సన్న బియ్యం ఏవీ?

- నాలుగు నెలలైనా అమలుకు నోచుకోని ప్రభుత్వ హామీ
- పౌష్టికాహారం లేక అంగన్‌వాడీ చిన్నారుల ఇబ్బందులు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఎదుగుదలకు అంగన్వాడీల నుంచి నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందిస్తామని ప్రభుత్వం నాలుగు నెలల క్రితం ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు. ఏప్రిల్ నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదు.దీంతో వారికి రేషన్ బియ్యంతోనే సరిపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.సదాశివపేట మండల, పట్టణ పరిధిలో 86 సాధారణ అంగన్ వాడీ కేంద్రాలు, 3 మినీ అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 1,391 మంది చిన్నారులు, 756మంది గర్భిణులు, 632మంది బాలింతలు ఉన్నారు.ఇటీవల ప్రభుత్వం ప్రగతిభవన్‌లో అంగన్ వాడి టీచర్లతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్రంలోని ప్రతి అంగన్ వాడీ కేంద్రానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. అయితే నాలుగునెలలు కావొస్తున్నా నేటికీ అంగన్ వాడీ కేంద్రాలకు సన్న బియ్యం రాలేదు. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు రేషన్ షాపుల ద్వారా వచ్చే దొడ్డు బియ్యంతోనే సర్దుకుంటున్నారు. 7నెలలనుంచి మూడేళ్ల చిన్నారులకు నెలకు 2.5కేజీల బాలామృతం ప్యాకెట్ తోపాటుగా నెలకు 16గుడ్లను అందిస్తున్నారు. అంగన్‌వాడీ చిన్నారులకు ప్రతిరోజూ ఒక్కో చిన్నారికి 75గ్రాముల బియ్యం, 15గ్రాముల పప్పు, 5గ్రాముల నూనె, ప్రతిరోజూ ఒక్క గుడ్డు, 20గ్రాముల స్నాక్స్, 25గ్రాముల కూరగాయల చొప్పున వండిపెడుతున్నారు.ఆరోగ్యలక్ష్మి కింద బాలింతలకు, గర్భిణులకు ప్రతి రోజు ఒక్కరికి150గ్రాముల బియ్యం, 30గ్రాముల పప్పు, 16గ్రాముల నూనె, 50గ్రాముల కూరగాయల చొప్పున వండి పెడుతున్నారు. అలాగే ప్రతి రోజు 250మిల్లి లీటర్ల పాలతో పాటుగా వారానికి రెండుసార్లు పెరుగు, ప్రతి బుధవారం రెండు గుడ్లను అందిస్తున్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రం ప్రభుత్వం సన్న బియ్యంతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తోంది. అయితే అంగన్‌వాడీ కేంద్రాల్లోని వారికి మాత్రం దొడ్డు బియ్యంతో కూడిన ఆహారాన్ని అందిస్తే వారికి పౌష్టికాహారం ఎలా అందుతుందో ప్రభుత్వం ఒక్కసారి మానవత్వంతో ఆలోచించాలని చిన్నారుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.



నందికంది కేంద్రంలో దొడ్డు బియ్యంతో భోజనం చేస్తున్న చిన్నారులు

ప్రభుత్వం నుంచి రావడం లేదు



ప్రభుత్వం నుంచి సన్న బియ్యం రాక పోవడంతో ప్రస్తుతం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు దొడ్డుబియ్యంతో భోజనం పెడుతున్నాం.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యంతో కూడిన భోజనం గూర్చి ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

–రేణుక పట్లోల్ల,సీడీపీఓ

న్యూస్ బాక్స్

వెల్‌నెస్ కేంద్రం పనుల పరిశీలన



సంగారెడ్డి టౌన్: పదిహేను రోజుల్లో వెల్‌నెస్ సెంటర్ పనులు పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కేంద్రప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ సంగారెడ్డికి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేయనున్న వెల్‌నెస్ సెంటర్ పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నర్సింలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

సదాశివపేట: కామర్స్ విద్యార్థుల్లో పోటీతత్వం పెరగినప్పుడే అద్భుతమైన ఫలితాలు సాధించగలుగుతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ లచ్చయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో కామర్స్ విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ రంగంలో చాల మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని కామర్స్ విద్యార్థులు సద్వినియోగించుకోవాలన్నారు. గ్రూప్ డిస్కషన్ ద్వారా సబ్జెక్ట్‌పై అవగాహన పెంచుకొని మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కామర్స్ విభాగపు హెచ్‌ఓడీ జ్యోతి , గ్రూప్ డిస్కషన్ కార్యక్రమ నిర్వాహకుడు శ్రీనివాస్, అధ్యాపకులు రామచంద్రం, జగదీశ్వర్, చంద్రశేఖర్, శివకుమార్, కృష్ణప్రియ, సావిద్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

విద్యుత్ అమరులకు నివాళులు

కొండాపూర్(సంగారెడ్డి): విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీఐటీయూ మండల కమిటీ సభ్యులు రాంచెందర్ పేర్కొన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు నివాళులు అర్పించారు. రాంచెందర్ మాట్లాడుతూ రెండువేల సంవత్సరంలో పెంచిన విద్యుత్ చార్జీలపై శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం అమానుషంగా నాయకులపై కాల్పులు జరిపిందన్నారు.

విమోచనాన్ని అధికారికంగా నిర్వహించాలి

కొండాపూర్(సంగారెడ్డి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామన్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎందుకు మాట మారుస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎంఐఎం లాంటి మతతత్వ శక్తులకు భయపడి తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరుస్తున్న ముఖ్యమంత్రి ఇకనైనా స్పందించి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలే ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతారన్నారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సతీష్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు ఆంజనేయులుగౌడ్, సత్యనారాయణ, జిలా ఉపాధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, సత్యమ్మ, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు సంగమేశ్వర్, ప్రశాంత్, కిషోర్‌కుమార్, రామప్ప, కృష్ణగౌడ్,మల్లేశం పాల్గొన్నారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

లోకల్ వాయిస్

రుణాలు మంజూరు చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి):స్వయం ఉపాధి కోసం రెండేళ్ల కితం బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న. ఇప్పటివరకు మంజూరు కాలేదు. ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను మంజూరు చేస్తుందని చెబుతుందే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ యువతకు కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి సబ్సిడీ రుణాలను విడుదల చేయాలి.



–ఈశ్వర్, మారేపల్లి

పాలకులు మారినా..అభివృద్ధి లేదు

- అమరుల స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం


అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

సంగారెడ్డి క్రైం: అనేక ఆంకాక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారారు కానీ అభివృద్ధి మాత్రం జరగడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరం మల్లేశం ఆరోపించారు. సోమవారం సంగారెడ్డిలో కేవల్ కిషన్ భవనంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ..2000 సంవత్సరంలో ఆగస్టు 28న విద్యుత్‌చార్జీలు తగ్గించాలని బషీర్‌బాగ్‌లో ఉద్యమించిన ప్రజలపైన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అమానుషంగా కాల్పులు జరిపి ముగ్గురు ప్రాణాలను బలితీసుకుందన్నారు. అనేక మంది గాయాలపాలయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలు, బయట రాష్ట్రాల నుంచి విద్యుత్‌ను కొనుగొలు చేస్తుందన్నారు. ప్రజల బాధలు తీర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆహారధాన్యాలు, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, మరో వైపు పెట్టుబడి గిట్టుబాటు ధర రాక రైతులు దివాళ తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జీ. సాయిలు, బీ. యాదవరెడ్డి, బీ. నాగేశ్వర్‌రెడ్డి, ఎం.మల్లేశ్వరీ, నాయకులు కృష్ణ, ఎండీ మహబూబ్‌ఖాన్, పాశ, మాణెమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

9న లోక్ అదాలత్


న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భవాని

కొండాపూర్(సంగారెడ్డి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు రాష్ట్ర న్యాయాధికార సంస్థ ఆదేశాల ప్రకారం.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణ్ చక్రవర్తి సూచనలతో సెప్టెంబర్ 9న మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ మార్గాన కేసులను స్నేహ పూర్వకంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్, భూ తగాదాలు, బ్యాంకు రికవరీలు, ప్రమాదాలు, విద్యుత్ చౌరం కేసులు, భార్యాభర్తల తగాదాల వంటి కేసులను సామరస్యంగా ఎలాంటి ఖర్చు లేకుండా రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు.

ధ్యానంతో ప్రశాంతత, ఆరోగ్యం

పిరమిడ్ స్వామీజీ బ్రహ్మర్షి ఆనంద్‌పత్రీజీ


పిరమిడ్‌కు శంకుస్థాపన చేస్తున్న స్వామీజీ, ఎమ్మెల్యే బాబుమోహన్

పుల్‌కల్(అందోల్): ద్యానంతోనే ప్రశాంతత సాధ్యం అవుతుందని పిరమిడ్ వ్యవస్థపకులు ఆనంద్ పత్రీజీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయిపాడ్ శివారులో పిరమిడ్(ద్యానకేంద్రం)కు ఎమ్మెల్యే బాబుమోహన్‌తో కలిసి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం సింగూర్‌లోని వెంకటేశ్వర ఆలయ ఆవరణలో నిర్వహించిన ధ్యాన అవగాహణ కార్యక్రమంలో స్వామీజీ మట్లాడుతూ..ధ్యానంతో మానసిక, ఆరోగ్య సమస్యలు రావన్నారు. మాంసాహారం మానేస్తే సమాజంలో హింస తగ్గుతుందన్నారు. అనేక అనారోగ్యాలకు మాంసం తినడమే కారణమన్నారు. ప్రతి ఒక్కరు రోజుకు కనీసం 20 నుంచి 30 నిమిషాల పాటు ధ్యానం చేయాలని సూచించారు. దీనికి ప్రత్యేకమైన స్థలం ఉంటే మనం చేసే ధ్యానానికి మరో రెండు, మూడింతల మానసిక ప్రశాంతంత వస్తుందన్నారు. ఎమ్మెల్యే బాబుమోహన్ సతీమణి ఇందిరా మట్లాడుతూ..తాను 2001లో పిరమిడ్ ధ్యాన కేంద్రంలో చేరానని అప్పటి నుంచి తనకు మంచే జరుగుతుందన్నారు. ధ్యానం చేయడంతో మనిషికి ప్రశాతంతాతో పాటు ఆరోగ్యం బాగుటుందన్న విషయం తనకు స్వయంగా తన అనుభవంలో తెలిసిందన్నారు. ఎమ్మెల్యే బాబుమోహన్ మట్లాడుతూ..ప్రతీ రోజు తాను ఔటర్‌రింగ్‌రోడ్డు ఎక్కినప్పటి నుంచి దిగే వరకు ఖచ్చితంగా ద్యానంలోనే ఉంటానన్నారు. ధ్యానంతో లాభాలు తప్ప నష్టం అంటూ ఉండదన్నారు. కార్యక్రమంలో పుల్‌కల్, అందోల్, అల్లాదుర్గం, మునిపల్లి, రాయికోడ్ మండలాల భక్తులు పాల్గొన్నారు.

పిరమిడ్ నిర్మాణానికి శంకుస్థాపన...

మండలంలోని రాయిపాడ్‌లో ఒక ఎకరా విస్తీర్ణంలో చేపట్టిన పిరమిడ్ నిర్మాణానికి సోమవారం స్థానిక ఎమ్మెల్యే బాబుమోహన్‌తో పాటు అయన సతిమణి ఇందిరా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ భూమిని విరాళంగా ఇచ్చిన రాంచందర్‌ను అభినందించారు.

వ్యాక్సిన్ తీసుకోవాలని బలవంతం చేయం

జిల్లా వైద్యాధికారి మోజీరామ్ రాథోడ్


అభ్యంతర పత్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

కోహీర్(జహీరాబాద్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ తీసుకోవాలని బలవంతం చేయబోమని జిల్లా వైద్యాధికారి మోజీరామ్ రాథోడ్ తెలిపారు. కోహీర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల నిర్వాహకులతో సోమవారం ఆయన తేల్చి చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ఎంఆర్ వ్యాధి నిరోధక టీకా మందును ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. అయితే విద్యార్థులు వారి తల్లిదండ్రుల అభీష్టం మేరకే టీకా మందు వేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు టీకా మందు ఇప్పించడానికి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు లిఖిత పూర్వకంగా అభ్యంతర పత్రంపై సంతకాలు చేసి ఇచ్చారని నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబరు 24 తేదీ వరకు కార్యక్రమం కొసాగుతుందని, వ్యాక్సిన్‌పట్ల సరైన అవగాహన కలిగిన తరువాతే ఇప్పించమని తెలిపారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి సదస్సును ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు జిల్లా వైద్యాధికారి తెలిపారు. అనంతరం ఆయన కోహీర్ పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, బిలాల్‌పూర్ మదర్సాను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఆయనతోపాటు తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మండల వైద్యాధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

కొండాపూర్(సంగారెడ్డి): ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల కార్యాచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఐబీ అతిథి గృహం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ..1 సెప్టెంబర్ 2004 తరువాత ఉద్యోగంలో చేరిన ప్రభుత్వ ఉద్యోగలందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న లక్షా 20 వేల మంది ఉద్యోగుల జీవితాలకు పదవీ విరమణ అనంతరం భరోసా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 1 ని విద్రోహదినంగా పాటించి, ఆ రోజున సీపీఎస్ ఉద్యోగులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలనీ పిలుపునిచ్చారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించకపోతే ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామనీ హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సయ్యద్ సాబేర్ అలీ, లక్ష్మయ్యయాదవ్, సాజిద్‌అలీ, సచ్చిదానంద రెడ్డి పాల్గొన్నారు.


డిగ్రీ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి


నారాయణఖేడ్: ఆదర్శ డిగ్రీ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

నారాయణఖేడ్: పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కళాశాలలో పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించి, మౌలిక సదుపాయాలను కల్పించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెంకటి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థుల సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో హాస్టల్ సౌకర్యం కల్పించాలన్నారు. కళాశాల భవనం నిర్మించి ఏడాదే అవుతున్నా భవనం వర్షానికి వాటర్ లీక్ అవుతుందని, భవనం పనుల్లో నాణ్యత లోపించిందని ఆరోపించారు. కళాశాల సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. లేని పక్షంలో ఆర్డీఓ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు జైపాల్‌రెడ్డి, సతీష్, సురేష్, ప్రకాష్ పాల్గొన్నారు.



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :
రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్‌వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రదానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.



యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41, 337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం



ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.



రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.



ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.



అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.



ప్రొకబడ్డీ లీగ్‌లో తలపడుతున్న మల్లేశ్

మొనగాడు



మల్లేశ్‌ను అభినందిస్తున్న జైపూర్ పింక్ పాంథర్స్ ప్రొకబడ్డి స్పాన్సర్ అభిషేక్‌బచ్చన్, ఐశ్వర్యారాయ్

శభాష్.. మల్లేశ్

- స్వయంకృషితో ఆటకు పదును
- కూత పెట్టాడంటే కోర్టు అదరాల్సిందే!
- పల్లె నుంచి జాతీయ స్థాయి వరకు..
- ప్రొకబడ్డీ లీగ్‌కు ఎంపికైన ఏకైక తెలుగోడు..
- కూలి చేసి ప్రయోజకుడిని చేసిన తల్లి
- కబడ్డీలో ప్రతిభతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం

హుస్నాబాద్:

హుస్నాబాద్ మండలం చౌటపల్లి కబడ్డీ క్రీడకు పెట్టింది పేరు. నిజానికి ఈ ఊళ్లో ఆడేందుకు మైదానం లేదు. శిక్షణ నిచ్చేందుకు కోచ్‌లు ఉండరు. ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ సున్నంతో కోర్టు తయారు చేసి సరదా తీర్చుకోవాలిందే. అలా సరదాగా ఆడిన కబడ్డీ నేడు జీవితానికి ఆదరువైంది. మట్టి కోర్టులో ఆడి.. గట్టి సత్తా గల క్రీడాకారునిగా నిల దొక్కుకుని జాతీయ స్థాయి నుంచి ప్రొ కబడ్డీ లీగ్ మ్యాచ్‌ల వరకు రాణిస్తున్న ఈ ప్రాంత ఆణిముత్యం మల్లేష్. అంతే కాదు, కబడ్డీ కోటాలో ప్రభుత్వ కొలువు కూడా సంపాదించాడు.

మల్లేష్‌ది నిరుపేద కుటుంబం. గంగాధరి భద్రయ్య, సత్తెమ్మ దంపతుల నలుగురు సంతానంలో మల్లేష్ చిన్నవాడు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. కుటుంబపోషణ భారం తల్లి సత్తెమ్మపై పడింది. ఆమె రెక్కలు ముక్కలు చేసుకుని పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దింది. అన్న శ్రీనివాస్ రెండేళ్ల క్రితం మృతి చెందాడు. తెలిసీ తెలియని వయసులో.. గ్రామంలో యువకులు సరదాగా ఆడుతున్న కబడ్డీని చూసి మల్లేష్ ఆ క్రీడ పట్ల ఆకర్షితుడయ్యాడు. సీనియర్ అటగాళ్లు పినికాశి రమేష్, తీగుళ్ల పోచయ్య, రమేష్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆట నేర్చుకున్న మల్లేష్ అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదవాడు.

నేషనల్ నుంచి ప్రోకబడ్డీ వరకు...

అండర్–19 నేషనల్ కబడ్డీ పోటీల్లో పాల్గొని మల్లేష్ తొలిసారి వెలుగులోకి వచ్చాడు. ఇంటర్మీడియట్ చదువుతూనే నేషనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని తన క్రీడా నైపుణ్యానికి పదును పెట్టుకున్నాడు. కబడ్డీ ఆటే ప్రాణంగా రోజూ ప్రాక్టీస్ చేస్తూ, హైదరాబాద్‌లోని సాయి కబడ్డీ అకాడమిలో చేరాడు. అక్కడే చదువుతో పాటు కబడ్డీలో మరింత తర్ఫీదు పొందాడు. అటు తరువాత చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, చెన్నై, మధురలో జరిగిన నాలుగు జూనియర్ నేషనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో నూ, హైదరాబాద్, కేరళ, తమిళనాడు, రాజ స్థాన్, కర్ణాటక సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లోనూ పాల్గొని మరింత పరిణితి సాధించాడు. అనంతరం గోవా, విశాఖపట్నం లో జరిగిన బీచ్ కబడ్డీ పోటీల్లో తన ప్రతిభను చాటాడు. బెంగళూరు, భూపాల్‌లో జరిగిన ఇండియన్ క్యాంప్‌లో ప్రాతినిథ్యం వహించాడు. ప్రొ కబడ్డీ పోటీలు మొదలు కావడంతో మల్లేష్ సెలబ్రిటీ హోదా దక్కించుకున్నాడు. 2014లో జరి గిన ఈ పోటీలలో బాలీవుడ్ హీరో అభిషేక్‌బచ్చన్ స్పాన్సర్‌గా ఉన్న జైపూర్ పింక్ పాంథర్స్ టీమ్‌లో చోటు దక్కించుకుని.. తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. మూడు సీ జన్లలో ఆడి రాణిం చాడు. దేశ వ్యాప్తంగా కబడ్డీపై క్రేజ్ పెంచిన ప్రొ కబడ్డీలో తెలుగు రాష్ట్రాల నుంచి మల్లేష్ ఒక్కడికే అవకాశం లభించింది. ఈ పోటీల్లో ఫస్ట్ సీజన్ విన్నర్‌గా మ ల్లేష్ నిలిచాడు. ప్రొ కబడ్డీ పోటీల్లో చూపిన నైపుణ్యానికి గాను 2015లో కబడ్డీ కోటా కింద కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగ అవకాశం లభించింది.



చప్పట్లు కొడుతున్న అభిషేక్‌బచ్చన్, మల్లేశ్

కబడ్డి ఆయనకు ప్రాణం...
నేషనల్ స్థాయి నుంచి
ప్రోకబడ్డి లీగ్ వరకు...
కబడ్డీ ప్రస్థానంలో మల్లేష్‌ది
అందేవేసిన చెయ్యి
కబడ్డీ కోటా కింద కమర్షియల్ టాక్స్ శాఖలో
కొలువు సాధించిన
మల్లేష్
ఇదే గ్రామానికి చెందిన
రేణుకా అదే కోవలో..



నేషనల్ కబడ్డీ పోటీల్లో ఆడుతున్న రేణుకా

ఈ పల్లె నుంచి మరో క్రీడాకారిణి

కబడ్డీలో పురుషులకు ధీటుగా మహిళా క్రీడాకారులూ తమ సత్తా చాటుతున్నారు. చౌటపల్లి గ్రామం నుంచి ఒకే ఇంటికి చెందిన ముడిగే సందీప్, బాబు, రేణుకలు కబడ్డీ క్రీడలో ఆరితేరుతున్నారు. వీరిది కడు నిరుపేద నేపథ్యం. చిన్నతనం నుంచి ఈ ముగ్గురూ సమయం దొరికినప్పుడల్లా ఖర్చుల కోసం కూలీ పనులకు వెళుతూ, చదువుతో పాటు క్రీడలో స్వతహాగా రాణిస్తున్నారు. 2017 నుంచి రేణుక కబడ్డీ క్రీడలో రాణిస్తోంది. రేణుక జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో తన ప్రతిభను చాటుతోంది. అన్నలు సందీప్, బాబుల ప్రోత్సాహంతో నేషనల్ కబడ్డీ, ఖోఖో పోటీలలో తన ప్రతిభను ప్రదర్శించింది. కరీంనగర్ శాప్ నిర్వహించే కబడ్డీ అకాడమీకి ఎంపికై తనలోని కబడ్డీ నైపుణ్యానికి మరింత పదును పెట్టింది. లక్నో, బెంగళూరు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లో తనదైన ముద్ర వేసింది. ఆరు జూనియర్, ఐదు సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లో ప్రాతినిధ్యం వహించింది. లక్నోలో జరిగిన జూనియర్ ఇండియన్ క్యాంప్‌తో పాటుగా, సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీలలో రేణుక కెప్టెన్‌గా వ్యవహరించింది. డిగ్రీ పూర్తి చేసిన ఆమె, కాకతీయ యూనివర్సిటీలో బీపీఈడీ (బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) పూర్తి చేసి, ప్రస్తుతం ఓయూ క్యాంపస్‌లో ఎంపీఈడీ (మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్) కోర్సు చదువుతోంది.

ప్రొకబడ్డీ లీగ్ ఆడడం అదృష్టం



మాది నిరుపేద కుటుంబం. నా తల్లి కూలీనాలీ చేసి నన్ను ప్రయోజకున్ని చేసింది. సీనియర్ క్రీడాకారుల స్ఫూర్తితో నేను ఈ స్థాయికి ఎదిగాను. చిన్న పల్లె నుంచి వచ్చిన నాకు ప్రొ కబడ్డీ లీగ్ పోటీల్లో ఆడే స్థాయికి ఎదగడం నా అదృష్టం. గ్రామస్తులు, స్నేహితులు ఎంతోగానో ప్రోత్సహించారు. స్పోర్ట్స్ కోటాలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగ అవకాశం రావడం నాలోని క్రీడా నైపుణ్యానికి లభించిన కానుక. క్రీడలను నమ్ముకుంటే భవిష్యత్ ఉంటున్నదనడానికి నేనే నిదర్శనం. ఈ సీజన్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ టీమ్‌లో అక్కడి స్థానికులకే అవకాశం కల్పించారు. ఇక్కడి తెలుగు టైటాన్స్ మాత్రం నాన్ లోకల్ వారికి చోటు కల్పించి ఏదో కారణాలతో ఇక్కడి వారిని పక్కకు పెట్టడం బాధాకరం. పల్లెల్లో ఎందరో క్రీడాకారుల ప్రతిభ మరుగున పడిపోతోంది. అటువంటి వారిని వెలికి తీయడానికి క్రీడా పోటీలు ఉపయోగపడాలి. మన తెలుగు వారికి టైటాన్స్‌లో ప్రాతినిథ్యం కల్పించాలి. – గంగాధరి మల్లేశ్



గెలుపు ఆనందంతో కేరింతలు కొడుతున్న జైపూర్ ప్రొకబడ్డీ టీమ్

ఆడుతూ.. ఆడిస్తూ!

నేడు జాతీయ క్రీడాదినోత్సవం

మిరుదొడ్డి(దుబ్బాక):

పేదరికం అడ్డు పడుతున్నా చదువును కొనసాగిస్తూ.... కుటుంబ సమస్యలు వెంటాడుతున్నా క్రీడల్లో ప్రతిభను చాటుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాల్‌బాడ్మింటన్‌లో తనదైన శైలిని కనబరుస్తూనే, ప్రజా సమస్యల పరిష్కారంలో పాలు పంచుకుంటున్నాడో యువకుడు. సంకల్ప బలం ముందు ఏదైనా తలొంచాల్సిందేనంటూ ఒకపక్క బాల్‌బ్యాడ్మింటన్‌లో రాణిసూనే మరెందరినో క్రీడాకారులకు శిక్షణనిస్తూ, మరోపక్క ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజాప్రతినిధిగా రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నాడు గొట్టం

పేదరికం వెంటాడుతున్నా తనలోని క్రీడా స్ఫూర్తిని పది మందికి పంచుతూ మంచి క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నాడు.

- పాలనలోనూ రాణిస్తూ..
- బాల్‌బ్యాడ్మింటన్‌లో ప్రతిభ
- మరెందరికో శిక్షణ
- ఎంపీటీసీగానూ సేవలు

పేదరికాన్ని జయించి..

మిరుదొడ్డికి చెందిన గొట్టం నర్సవ్వ, లింగయ్యల కుమారుడు భైరయ్య. టెన్త్ చదివే సమయంలోనే మండల, డివిజన్, జిల్లా స్థాయి బాల్‌బాడ్మింటన్‌లో రాణించాడు. అదే సమయంలో తండ్రి లింగయ్య, అన్న సత్తయ్య కొద్ది రోజుల వ్యవధిలోనే అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో కుటుంబ భారమంతా భైరయ్యపై పడింది. ఒక పక్క కుటుంబ పోషణ కోసం కూలీ నాలీ, పార్ట్ టైం జాబ్ చేస్తూ తల్లిని, చెల్లిని పోషించాడు. తన ప్రతిభకు గుర్తింపునిచ్చిన బాల్ బాడ్మింటన్‌లో ఇప్పటికీ రాణిస్తున్నాడు. సంగారెడ్డిలో ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో 1999, 2000 సంవత్సరంలో జరిగిన బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భైరయ్య టీం మొదటి బహుమతి అందుకుంది. దీంతో భైరయ్య జిల్లా జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. 2001లో కెప్టెన్‌గా నియమించారు. వరుసగా 2003, 04, 05, 06 వరకు అప్పటి ఉమ్మడి రాష్ట్ర స్థాయి విజయనగరం జిల్లాతో పాటు, కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొని విజయదుందుభి మోగించి అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లాకు తమమానికంగా నిలిపాడు. 2002లో నిజామాబాద్ జిల్లా గిరిరాజా డిగ్రీ కాలేజీలో జరిగిన టోర్నమెంట్‌లో జిల్లాను విజేతగా నిలిపాడు. ఉమ్మడి మెదక్ జిల్లాను విజేతగా నిలిపిన భైరయ్యను ఉస్మానియా యూనివర్శిటీ స్థాయి జోన్ బాల్ బ్యాడ్మింటన్ ఫోర్త్ బాల్ బ్యాడ్మింటన్‌లో రాణిస్తూ ఎన్నో బహుమతులను కైవసం చేసుకున్నాడు.



అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పిచ్చయ్యతో భైరయ్య

‘పిచ్చయ్య స్ఫూర్తి’తో ....

అప్పటికే ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో బాల్ బాడ్మింటన్‌లో రాణిస్తున్న భైరయ్య హైదరాబాద్‌లో జరుగుతున్న టోర్నీ క్రీడాత్సవాలకు హాజరైన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పితామహుడు పిచ్చయ్యను కలుసుకున్నాడు. ఈ క్రీడలో ఎలా రాణించాలో ఆయన వద్ద సలహా సూచనలు అందిపుచ్చుకున్నాడు. పిచ్చయ్య స్ఫూర్తితో తను ఎంచుకున్న క్రీడా రంగంలో రాణిస్తూనే, ఆసక్తి కలిగిన యువకులను, విద్యార్థులను గుర్తించి మిరుదొడ్డిలోనే శిక్షణ ఇస్తూ రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్నాడు.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా...

రాష్ట్ర స్థాయికి మంచి క్రీడాకారులను తయారు చేస్తున్న భైరయ్య ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకమయ్యారు. జిల్లా క్రీడాకారుల సెలక్షన్ కమిటీలో కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్ర స్థాయికి ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులను ఎంపిక చేయడంలో నిమగ్నమవుతున్నాడు.



గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా శిక్షణ ప్రారంభంలో...

ప్రజాప్రతినిధిగా....

భైరయ్య 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ (టీఆర్ఎస్) అభ్యర్థిగా బరిలో నిలిచాడు. సంపన్నుల మధ్య పేదరికంతో ఎంపీటీసీ అభ్యర్థిగా నిలిచిన భైరయ్య వైపే ఓటర్లు మొగ్గు చూపారు. ఫలితంగా తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రతి సంక్షేమ పథకం అమలు కావడానికి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తుంటాడు. మండల సర్వసభ్యసమావేశాల్లో పాల్గొంటూ, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నాడు.



ఉమ్మడి జిల్లా క్రీడాకారుల సెలెక్షన్ కమిటీ సభ్యులతో భైరయ్య

సంకల్పం ముందు సమస్యలు చాలా చిన్నవి



సంకల్పం ముందు సమస్యలు చాలా చిన్నవిగా భావిస్తాను. పేదరికం వెంటాడుతున్నా ప్రతిభ ముందు పేదరికం బలాదూర్. నాలోని క్రీడాకారున్ని గుర్తించిన మా గురువు పీఈటీ పృథ్వీరాజ్ సారు, నా వెన్నంటి ఉన్న మంజీర యూత్ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉంది. రాజకీయంగా దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చొరవ, సలహాలు, సూచనలతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాను. ఇప్పటికి కూడా బాల్ బాడ్మింటన్ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడే క్రీడాకారులను తయారు చేస్తున్నాను.

– గొట్టం భైరయ్య, ఎంపీటీసీ, బాల్ బాడ్మింటన్ క్రీడాకారుడు, మిరుదొడ్డి



భైరయ్య వద్ద శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

జాతీయ స్థాయి టోర్నీకి ఎంపికయ్యా....



భైరయ్య వద్ద బాల్ బాడ్మింటన్‌లో శిక్షణ పొందాను. ఆయన వద్ద తీసుకున్న శిక్షణ ఎంతో దోహదం చేసింది. మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర , జాతీయ టోర్నీకి ఎంపికయ్యాను. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొన్నాను. త్వరలో జమ్మూ కశ్మీర్‌లో అండర్ 17 విభాగంలో జరిగే జాతీయ స్థాయి టోర్నీలో పాల్గొనబోతున్నాను.

– పెద్దమాతరి తరుణ్, బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, మిరుదొడ్డి.



ఈ గబ్బర్‌సింగ్ పరుగులో ‘కింగ్’

రాష్ట్రస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థి
జాతీయస్థాయిలోనూ రాణిస్తున్న వైనం

మెదక్‌జోన్: ఓ గిరిజన విద్యార్థి పరుగులో దూసుకుపోతున్నాడు. రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన ఆ విద్యార్థి జాతీయస్థాయి పరుగు పం దెంలో ఐదో స్థానంలో నిలిచాడు. దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని చెబుతున్నాడు. టేక్మాల్ మండలం అచ్చన్నపల్లి తం డాకు చెందిన లంబాడి లక్ష్మి, బిక్యా దంపతుల మూడో సంతానం గబ్బర్‌సింగ్ పాపన్నపేట జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ చదువు తున్నాడు. గబ్బర్ సింగ్‌కు చిన్నప్పటి నుంచి పరుగంటే అమితమైన ఇష్టం ఎంతటి పందెమైనా అలవోకగా పరుగు తీసేవాడు. ఎలకుర్తి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న క్రమంలో ఇతడిని గమనించిన పీఈటీ అథ్లెటిక్స్ వైపునకు మల్లించారు. నిత్యం గంటపాటు గబ్బర్ సింగ్ ను గ్రౌండ్‌లో వంద నుంచి వెయ్యి మీటర్ల వరకు పరుగెత్తించేవారు. కీలక అంశాలను నేర్పించారు. పీఈటీ చెప్పిన అంశాలను తూచాతప్పకుం డా పాటించిన విద్యార్థి రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్నాడు. రెండు సంవత్సరాలుగా వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, విజయవాడ, గచ్చిబౌళి సహా 15 జిల్లాల్లో జరిగిన మూడు, ఐదు కిలోమీటర్ల పరుగుపందాల్లో పాల్గొన్నాడు. 2016 గచ్చిబౌలిలో మూడు కి లోమీటర్ల పరుగు పందెంలో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించాడు. గతేడాది పూణే, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీల్లో నాలుగు, ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన పలు పోటీల్లోనూ పతకాలను సాధించాడు.

శిక్షణతో ముందుకు

పదో తరగతి వరకు పీఈటీ నేర్పిన మెలకువలతో పరుగులో రాణిస్తున్న గబ్బర్‌సింగ్ 2015 సంవత్సరంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలోని క్రీడా పాఠశాలలో శిక్షణ పొందుతున్నాడు. శిక్షకుల సూచన మేరకు నిత్యం రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లాంటి క్రీడల్లో నైపుణ్యం పెంచుకుంటున్నాడు. జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించి దేశానికి పేరు ప్రతిష్టలు తేవాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు గబ్బ ర్‌సింగ్ తెలిపాడు.

- జాతీయ స్థాయిలో రాణించిన తరుణ్
- 12 సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన వైనం

ఆల్ రౌండర్



తరుణ్ (ఫైల్)

జోగిపేట(అందోలు): అందోలు గ్రామానికి చెందిన తరుణ్ అనే క్రీడాకారుడు (ఆల్‌రౌండర్) జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాణించాడు. 2016వ సంవత్సరం డిసెంబర్‌లో చత్తీస్‌ఘడ్, 2017వ సంవత్సరంలో మహరాష్ట్రలోని ముంబైలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్నాడు. ఈ క్రీడాకారుడు కోర్ఫ్‌బాల్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను కనబరచి బహుమతులను సంపాదించాడు. చిన్నప్పటి నుంచే క్రీడల పట్ల ఆసక్తితో ఉన్న తరుణ్ పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుల వద్ద ప్రత్యేక శిక్షణ పొంది.. మంచి ప్రావీణ్యత సంపాదించాడు. మండల, జిల్లా స్థాయిల్లో రాణిస్తున్న తరుణ్‌ను క్రీడలపట్ల ఉన్న ఆసక్తిని గమనించి.. గుర్తించి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. దీంతో జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికై ఆయా జిల్లాల్లో మంచి ప్రతిభను కనబరచడంతో రెండుసార్లు జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలకు ఎంపికయ్యాడు. ఈ రాష్ట్రంలోని కరీంనగర్, రంగారెడ్డి, మెదక్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 12 సార్లు పాల్గొని బహుమతులను సాధించాడు. ఈ పోటీల్లో తరుణ్ ఆల్‌రౌండ్ ప్రతిభను చాటారు. కబడ్డీ, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్లలో పాల్గొన్నాడు.

తైక్వాండోలో రాణిస్తున్న ధనుష్‌గౌడ్

అంతర్జాతీయస్థాయిలో పేరు తెచ్చుకోవాలన్న ఉత్సాహంతో ముందడుగు



ధనుష్‌గౌడ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రాష్ట్ర, జాతీయ స్థాయి తైక్వాండో కరాటేలో ధనుష్‌గౌడ్ రాణిస్తున్నారు. భెల్ టౌన్‌షిప్‌కు చెందిన ధనుష్‌గౌడ్ ప్రస్తుతం మాదాపూర్‌లోని ఆర్వెన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ధనుష్ తండ్రి సతీష్‌గౌడ్ తైక్వాండో శిక్షకుడు కావడంతో ఆయనకు చిన్ననాటి నుంచి ఎక్కువ మోజు ఉండేది. అందులో భాగంగానే ధనుష్ మూడో ఏట నుంచే కరాటే నేర్చుకోవడం ప్రారంభించాడు. ప్రస్తుతం రెండో బ్లాక్ డాన్‌ను సాధించి రాష్ట్ర స్థాయిలో ఆ యువకుడు ముందుకు సాగుతున్నాడు. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో 15 మెడల్స్ సాధించాడు. జాతీయస్థాయిలో ఆరు ఈవెంట్లలో పాల్గొనగా అందులో రెండింటిలో విజయం సాధించాడు. ఈ ఏడాది జూలైలో డిల్లీలో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో క్రీడా పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ఇందులో 17 దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా ఒలంపిక్‌లో పాల్గొని బంగారు పతకం సాధించాలనే లక్ష్యంతో శిక్షణ తీసుకుంటున్నాడు. ఉదయం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు శిక్షణ తీసుకుంటున్నాడు. విద్యాబుద్ధులకు ఎలాంటి ఆటంకం కాకుండా ప్రత్యేక శిక్షణ పొందుతున్నాడు. ధనుష్‌గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకుని స్థానిక యువకులు సైతం కరాటేలో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ధనుష్‌గౌడ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునేలా కఠోర శిక్షణ తీసుకుంటున్నానని తెలిపారు. తన తండ్రి సతీష్‌గౌడ్ ఇచ్చిన శిక్షణతో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



కలెక్టర్ కార్యాయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): సమాన పనికి, సమాన వేతనం చెల్లించి, పదో పీఆర్‌సీకి అనుగుణంగా వేతనాలను చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతి తక్కువ వేతనాలతో కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీంకోర్టు ఉద్యోగం కాంట్రాక్టా..? పర్మినెంటా..? అనే సంబంధం లేకుండా సమాన పనికి సమాన వేతనం కల్పించాలని చెప్పినప్పటికీ దానికి విరుద్ధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. గురుకుల వసతిగృహాల మాదిరిగానే కేజీబీవీలో కూడా 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యను చెబుతున్నప్పటికీ గురుకుల ఉపాధ్యాయులకు ఇచ్చిన వేతనంలో సగం కూడా కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు సువర్ణ, ప్రకాష్, విజయలక్ష్మి, సమియొద్దీన్, ఉమాదేవి పాల్గొన్నారు.

పనిచేసే వారినే ఎన్నుకోవాలి

విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాశ్

రామాయంపేట(మెదక్): విద్యుత్ కార్మిక సంఘం ఎన్నికల్లో పని చేసే వారినే ఎన్నుకోవాలని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి రామాయంపేట వచ్చిన ఆయన స్థానిక సబ్‌స్టేషన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు సంబంధించి ఏపని కావాలన్నా తమ సంఘంతోనే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో టీఎస్ఎస్‌పీయూసీఎల్ కంపెనీ రాష్ట్ర కోశాధికారి వొరం సత్యనారాయణ, రీజినల్ ఉపాధ్యక్షుడు పంచాల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు అక్కల బాలయ్య, ఇతర సంఘాల సభ్యులు మహేందర్, స్వామి, కుమార్, శేఖర్, సురేందర్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఆగిపోయిన చదువు..ఓపెన్ స్కూల్‌లో కొనసాగింపు

కొండాపూర్(సంగారెడ్డి): ఓపెన్ స్కూల్ అండతో ఆగిపోయిన చదువుకు కొనసాగించే చక్కటి అవకాశం ఉందని కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ తెలిపారు. ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ర్యాలీని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది డ్రాప్‌అవుట్, ఆగిపోయిన చదువుకు తిరిగి కొనసాగించి ఉన్నత విద్యను అభ్యసించి, ఉద్యోగాలను పొందే అవకాశం ఓపెన్ స్కూల్ కలిగిస్తుందన్నారు. సమాజంలో చదువు మానేసిన ప్రతీ ఒక్కరూ అవకాశాన్ని వినియోగించడానికి అధ్యయన కేంద్రాల కో ఆర్డినేటర్లు కృషి చేయాలన్నారు.

అనంతరం జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా డీఈఓ సరోజినిదేవి, రాష్ట్ర ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ సునీత, జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి, డీఐఈఓ కిషన్, నోడల్ అధికారి లింబాజి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

జాక్టో ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

మెదక్ మున్సిపాలిటీ: పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. స్థానిక ఆర్అండ్ బీఅతిథి గృహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్రంలో లక్షా ఇరవై వేల మంది ఉపాధ్యాయ, ఉద్యోగులు సీపీఎస్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం వీరికి భరోసాలేదన్నారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యా య సంఘాల నాయకులు ప్రణీద్, మధుసూదన్, సత్యనారాయణ, శ్రీరాములు, నాగేశ్వర్‌రావు, శశి కుమార్, విజయ నిర్మల పాల్గొన్నారు.

జానపద కళలకు పుట్టినిల్లు తెలంగాణ

కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: సమాజంలోని పరిస్థితుల నుంచే జానపదకళలు జీవం పోసుకున్నాయని కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ అన్నారు. జానపద దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన జానపద జాతరలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, డీఆర్‌ఓ రఘురాంశర్మ పాల్గొన్నారు. జానపదకళలు సమాజ పోకడలకు అద్దం పడతాయని, కళాకారులు తమ కళాతృష్ణను తీర్చుకునేందుకు జానపద కళలను ఎంచుకోవడాన్ని కలెక్టర్ అభినందించారు. జానపదకళలను వచ్చే తరాలకు అందించేందుకు కళాకారులు కృషి చేయాలన్నారు. వివిధ జానపద కళారూపాలు ప్రదర్శించిన కళాకారులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముద్దంగుల ఎల్లయ్య బృందం ప్రదర్శించిన పల్లె సుద్దులు, సీహెచ్ నర్సింహులు బృందం చిడుతల రామాయణాన్ని ప్రదర్శించాయి. మాలోత్ సక్రి బృందం లంబాడా నృత్యం, మహ్మద్ అహ్మద్ బృందం గుస్సాడి నృత్యం, యాదమ్మ బృందం కోలాటం, వై.మాణిక్యం బృందం బుర్రకథతో ఆకట్టుకున్నాయి. ఏ.రవికుమార్ బృందం డప్పు ప్రదర్శన, మహేశ్ బృందం జానపద గేయాలతో అలరించారు. సమావేశంలో జిల్లా అధికారులు యామిని, మోతి, వెంకటేశ్వర్లు, శ్రీధర్, జానపదుల కళాకారుల సంఘం రాష్ట్ర కోశాధికారి నారాయణరావు పాల్గొన్నారు.

దళితుల శ్మశానవాటిక స్థలాన్ని రక్షించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

కేవీపీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

సంగారెడ్డి క్రైం: పటాన్‌చెరు మండలం పాటి ఘనపూర్ దళితుల శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేవల్ కిషన్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. ఘనపురంలోని దళితులు మృతి చెందితే కనీసం ఖననం చేయడానికి కూడా స్థలం లేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా సర్వే నెంబర్ ఒకటిలో ఖననం చేస్తున్నారని, రియల్ ఏస్టేట్‌తో భూముల విలువ పెరగడంతో ఈ భూమి మాది అని శ్మశానవాటిక స్థలంలో వెంచర్లు వేస్తున్నారని, అడ్డుకున్న దళితులపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. వెంచర్లకు అనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాగేశ్వర్, కేవీపీఎస్ నాయకులు రాంచందర్, గ్రామ దళితులు మోహన్, కృష్ణ, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

'చెరువు శిఖం కబ్జా' వార్తకు స్పందన

కదలిన యంత్రాంగం

సాక్షి ఎఫెక్ట్..


చెరువు శిఖం వద్ద ఉన్న జేసీబీలను తొలగిస్తున్న తహసీల్దార్ ఇతర రెవెన్యూ సిబ్బంది

పటాన్‌చెరు: శంభునికుంట చెరువు శిఖం భూమిని కాపాడుతామని తహసీల్దార్ వైఎన్.గిరి తెలిపారు. ఎలాంటి ఆక్రమణలు సహించేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. 'సాక్షి'లో సోమవారం ప్రచురితమైన 'చెరువు శిఖం కబ్జా' వార్తకు ఆయన స్పందించారు. సోమవారం ఉదయం 8 గంటలకల్లా పటాన్‌చెరు తహసీల్దార్ గిరి బీరంగూడలోని శంభునికుంట చెరువుకు చేరుకుని జేసీబీలతో శంభునికుంట చెరువు హద్దులను గుర్తిస్తూ.. దానికి ట్రెంచ్ తవ్వించారు. పథకం ప్రకారం మట్టి పోస్తూ చెరువును ఆక్రమిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. చెరువులో మట్టి పోసి నింపడం తగదన్నారు. అక్కడున్న జేసీబీలన్నింటినీ పంపించి వేశారు. మరిన్ని నిర్మాణాలను కూడా తొలగిస్తామని ఆయన వివరించారు. 'సాక్షి'లో వచ్చిన వార్తకు అధికార యంత్రాంగం అత్యంత వేగంగా స్పందించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అధికారులను స్థానిక ప్రజలు అభినందించారు. తహసీల్దార్ గిరి ఉదయమే వాకింగ్ ట్రాక్ సూట్‌లో క్షేత్రస్థాయికి చేరుకుని విధులు నిర్వహించడం విశేషం.

బురద రోడ్డుపై.. ట్రాలీ వ్యాన్లో.. డిప్యూటీ సీఎం కడియం ప్రయాణం


బురద రోడ్డు మీదుగా ట్రాలీ వ్యాన్‌లో పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకుంటున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తదితరులు

కాగా, పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ప్రారంభించడానికి వచ్చిన డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మీడియా సిబ్బంది పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని బురద రోడ్డు ద్వారా చేరుకోవడానికి నానా అవస్థలు పడ్డారు. ట్రాలీ వ్యాన్ ఏర్పాటు చేసి అందులో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రయాణించారు. తిరుగు ప్రయాణంలో మీడియా సిబ్బంది ప్రయాణిస్తున్న ట్రాక్టర్ సపోర్టింగ్ కర్రలు విరిగిపోవడంతో ఒక్కసారిగా ఆందోళన చెందారు. చివరకు క్షేమంగా రోడ్డుకు చేరడంతో పోలీసులు, ప్రభుత్వ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

– బి.శివప్రసాద్, సాక్షి ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

మొక్కల సంరక్షణ చేపట్టాలి

మెదక్ జేసీ సురేష్‌బాబు

కొల్చారం(నర్సాపూర్): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జిల్లా అధికారులు నిర్దేశించిన ప్రకారం హరితహారం ద్వారా మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ బాధ్యత చేపట్టాలని మెదక్ జాయింట్ కలెక్టర్ సురేష్‌బాబు అన్నారు. కొల్చారం ఎంఆర్‌సీ కార్యాలయంలో హరితహారం, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహణపై సోమవారం ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీ మాట్లాడారు. ఎంఈఓ నీలకంఠం మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 7,896 మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించుని 1,526 మొక్కలు నాటామన్నారు. జేసీ మాట్లాడుతూ పాఠశాల ఆవరణల్లోనే కాకుండా గ్రామంలో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు.

నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

- కోట్లాది రూపాయలతో గురుకులాల ఏర్పాటు
- 2018 నాటికి ఇంటింటికీ తాగునీరు
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



పశువుల మార్కెట్ యార్డును ప్రారంభిస్తున్న కడియం శ్రీహరి

సంగారెడ్డి రూరల్: రాష్ట్రంలో రూ.325 కోట్లతో కొత్త కళాశాలలు, భవనాలు, వసతిగృహాలను ఏర్పాటు చేశామని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వెల్లడించారు. సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట శివారులో రూ.5.15 కోట్లతో నూతనంగా నిర్మించిన పాలిటెక్నిల్ కళాశాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు తగ్గి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల్లో 50 శాతం ప్రవేశాలు పెరిగాయన్నారు. 90 నుంచి 96 శాతం వరకు ఫలితాలు కూడా పెరిగాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 525 గురుకులాలను స్థాపించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 315 గురుకులాలు ఉంటే.. తాము అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో నూతనంగా 525 గురుకులాలను నిర్మించడంతోపాటు మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. రాష్ట్రంలో 57 పాలిటెక్నిక్ కళాశాలలు ఉండగా, వాటిలో 13 కళాశాలలను బాలికలకు కేటాయించామన్నారు. అంతకు ముందు కులబ్‌గూర్ శివారులో నూతనంగా నిర్మించిన పశువుల మార్కెట్ యార్డును మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నరని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంతో 90 నుంచి 96 శాతం వరకు ఫలితాలు పెరిగాయన్నారు. పాలిటెక్నిక్ కళాశాలకు రోడ్డు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. అంతకుముందు మండలంలోని కులబ్‌గూర్ శివారులో రూ.75 లక్షలతో నిర్మించిన పశువుల మార్కెట్ యార్డును వారు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణి, జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, కులబ్‌గూర్ సర్పంచ్ సాలీబాయి, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యవసాయ పరిశోధనలు చేయాలి

వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సంగారెడ్డి రూరల్: రైతు సమస్యలను పరిష్కరించేందుకు రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయంలో రైతులకు ఉపయోగపడే విధంగా యంత్రీకరణలో నూతన పద్ధతులను కనుగొనేందుకు విద్యార్థులు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రమైన కంది శివారులోని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో రూ.7.30 కోట్లతో నిర్మించిన హాస్టళ్ల సముదాయ భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. రైతు సమన్వయ సమితిల్లో మహిళలకు మూడో వంతు సభ్యత్వాలను కేటాయిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10,800 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, ఆ గ్రామాల్లోని రైతులందరూ సమన్వయ సమితి సభ్యులుగా చేరవచ్చన్నారు. ఈ సమితిల్లో అన్ని కులాలకు చెందిన రైతులను సభ్యులుగా తీసుకుంటామని, రాజకీయాలకతీతంగా గ్రామ రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. 15 మందితో గ్రామ సమితి, 24 మందితో మండల సమితి, జిల్లా సమితి కూడా 24 మందితో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రైతులకు పెట్టుబడులు తగ్గించి పంటల దిగుబడి అధికంగా వచ్చేలా కళాశాల విద్యార్థులు యాంత్రీకరణ పద్ధతులను కనిపెట్టాలని సూచించారు. ప్రతిభ ఉంటే మీ కోసం పారిశ్రామికవేత్తలు పరుగెత్తుకుని వస్తారని తెలిపారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. దేశంలోనే వ్యవసాయంలో తెలంగాణను ముందు వరుసలో ఉంచాలనే తపనతో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే అత్యున్నతస్థానంలో కంది వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల పేరు నిలిచేలా చూడాల్సిన బాధ్యత విద్యార్థులదేనన్నారు. ఎమ్మెల్యే చింతాప్రభాకర్, ఆగ్రో సంస్థ చైర్మన్ కిషన్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్ గౌడ్, సీడీసీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నారాయణయాదవ్, కంది సర్పంచ్ ఉమారాణి, ఎంపీటీసీ కృష్ణాగౌడ్, కళాశాల వైస్ చాన్స్‌లర్ ప్రవీణ్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిల్వేరి ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ఆత్మహత్యలు నివారించేందుకు చర్యలు

న్యాల్‌కల్(జహీరాబాద్): అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వాటిని నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని బసంత్‌పూర్–మామడ్గి గ్రామాల శివారులోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో రూ.1.60కోట్లతో నిర్మించిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వసతిగృహాలను సోమవారం ఆయన ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. వచ్చే యాసంగి నుంచి 24 గంటల నిరంత విద్యుత్ సరఫరా చేస్తామని, రైతులకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు కోసం పెట్టుబడు కింద ఎకరాకు రూ.4 వేలు ఇస్తున్నామన్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే గీతారెడ్డి, ఎమ్మెల్సీ ఎండీ.ఫరీదొద్దీన్ మాట్లాడారు. అనంతర పరిశోధనా కేంద్రం ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. వ్యవసాయ పాలిటెక్నిక్ ఉప కులపతి ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్ మీనాకుమారి, ఉద్యానవనశాఖ అధికారి సోమశేఖర్, శాస్త్రవేత్తలు విజయ్‌కుమార్, మధుబిందు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉమాకాంత్ పాటిల్, లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, నామ రవికిరణ్, రవీందర్, చంద్రప్ప, నర్సింహారెడ్డి, రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగుల చట్టం కోసం ఉద్యమం

- రిజర్వేషన్లకు దూరంగా వికలాంగులు
- విద్య, ఉద్యోగాల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- 2016 వికలాంగుల చట్టం అమలు కోసం ఉద్యమం
- ఎన్‌పీఆర్‌డీ జాతీయ ఉపాధ్యక్షుడు నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

సంగారెడ్డి క్రైం: విద్య, ఉద్యోగాల్లో ఐదు శాతం రిజర్వేషన్ అమలు కోసం దేశవ్యాప్త ఉద్యమం చేస్తామని ఎన్‌పీఆర్‌డీ జాతీయ ఉపాధ్యక్షుడు జి.ఎన్.నాగరాజు హెచ్చరించారు. సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లిలో సోమవారం ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ద్వితీయ మహాసభలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. విద్య, ఉద్యోగాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు. వికలాంగులకు ప్రత్యేక విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకమైన పాఠశాలలు లేకపోవడంతో ఉన్నత చదువులకు వికలాంగులు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు పొందలేక పోతున్నారని, రైల్వేశాఖలో 0.01 శాతం మాత్రమే వికలాంగులకు ఉద్యోగాలు ఉన్నాయన్నారు. ఐదు శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 2016 చట్టం అమలుకు ఎందుకు రూల్స్ రూపొందించడం లేదన్నారు. చట్టాలు రూపొందించకుండా వికలాంగుల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు రూ.300 మాత్రమే పింఛన్ ఇస్తుందని, ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రతి నెలా రూ.5 వేలు ఇవ్వాలన్నారు. వికలాంగులపై వేధింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయని, వాటి నివారణకు ప్రత్యేక చట్టం తేవాలన్నారు. స్థానిక సంస్థల బడ్జెట్‌లో ఐదు శాతం నిధులను వికలాంగుల కోసం ఖర్చు చేయాలన్నారు. వికలాంగుల పోస్టులను భర్తీ చేయకుండా వివక్షత పాటిస్తున్నారన్నారు. ఎన్‌పీఆర్‌డీ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 16, 17 తేదీల్లో జరుగనున్నాయన్నారు. కార్యక్రమంలో ఐద్వా జాతీయ కమిటీ సభ్యురాలు జ్యోతి, టీపీజేఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు మల్లేశం, వేణుగోపాల్, సర్దార్, నర్సింహారెడ్డి, ఆడివయ్య, మాణిక్యం, సాయిలు, ఖాజా, వెంకట్, గోపాల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ సాధన కోసం పాదయాత్ర

- జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో సక్సెస్
- జేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్



పట్టణంలో జేఏసీ, అఖిలపక్షం పాదయాత్ర

సంగారెడ్డి అర్బన్:

సంగారెడ్డికి మెడికల్ కాలేజీ సాధన కోసం జేఏసీ, ఆఖిలపక్షం ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టిన పాదయాత్ర సోమవారం సక్సెస్ అయ్యింది. ఓ వైపు మంత్రుల పర్యటన, పాదయాత్రతో ఐబీ అతిథిగృహం వద్ద సందడి వాతావరణం నెలకొంది. పాదయాత్రలో భాగంగా నాయకులు ర్యాలీగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ బీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సంగారెడ్డికి మెడికల్ కాలేజ్ మంజూరు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ముఖ్యమంత్రితో చర్చించాలన్నారు. వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. లేదా అఖిల పక్షంతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జేఏసీ జిల్లా చైర్మన్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ముగ్గురు మంత్రులు హామీ ఇచ్చినప్పటికీ సంవత్సరాల తరబడి నాన్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డివిజన్ కన్వీనర్ తుల్జారెడ్డి, టీపీటీఎఫ్ నాయకులు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి లక్ష్మయ్య, ఎస్టీయూ అధ్యక్షుడు సాబెర్, సీపీఐ నాయకులు వాజీర్‌బేగ్, తాజుద్దీన్, నీలిదండు అధ్యక్షుడు మాణిక్యం, నాయకులు మల్లారెడ్డి, సురేష్, ఆశప్ప, జగదీష్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్‌పూర్‌కు తరలిన అధికారులు, ప్రజాప్రతినిధులు

- పరిస్థితులను సమీక్షించిన అధికారులు
- పారిశుద్ధ్య నిర్వహణకు రూ. 50 వేలు మంజూరు

కోహీర్(జహీరాబాద్): డయేరియా బారినపడి అతలాకుతలమైన మండలంలోని సిద్దాపూర్ తండాను సోమవారం ఎంపీపీ జంపాల అనిత, జెడ్పీటీసి స్రవంతిరెడ్డి, జిల్లా వైద్యాధికారి మోజీరామ్ రాథోడ్ సందర్శించి ప్రజల్లో భయాందోళనలు తొలగించే ప్రయత్నం చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న ఇద్దరు డయేరియా బాధితుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారు పాతవారేనని ఆదివారం నుంచి కొత్తగా ఎవరు డయేరియా బారిన పడలేదని సిబ్బంది తెలిపారు. డయేరియా వ్యాధికి సంబందించి చికిత్సకు అవసరమగు అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని తండాలో మామూలు పరిస్థితులు నెలకొనేంత వరకు ప్రత్యేక వైద్యశిబిరం కొనసాగుతుందని జిల్లా వైద్యాధికారి తెలిపారు. అనంతరం తండాలో పర్యటించారు. నల్లాలకు గుంతలను పూడ్చుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తండావాసులకు సూచించారు. ఇళ్ల పరిసరాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డయేరియా ప్రబలిన తర్వాత ట్యాంకరు ద్వారా సరఫరా చేస్తున్న నీరు సైతం ఎర్రగా తాగడానికి అనుకూలంగా లేదని తండావాసులు అధికారులకు తెలిపారు. తండాలో పారిశద్ధ్య నిర్వహణకు రూ. 50 వేలు వెంటనే మంజూరు చేస్తున్నామని ఎంపీడీఓ భిక్షపతి తెలిపారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఈఓపీఆర్డీ శ్రీనివాస్‌రెడ్డి, మండల వైద్యాధికారి శ్రీధర్, సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రాచయ్య, ఎంపీటీసీ స్వర్ణలత, నాయకులు భూమయ్య, శంకర్, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో బాధిత మహిళ పరిస్థితిని తెలుసుకుంటున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
లై: సితార
జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15
నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

డీఎస్సీ నిర్వహించాలి



మంత్రితో అభ్యర్థులు

కొండాపూర్(సంగారెడ్డి): కొత్త జిల్లాల ప్రకారంగా డీఎస్సీని నిర్వహించాలని నూతన జిల్లాల డీఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెన్నం అనిల్‌రెడ్డి డిమాండ్ చేశారు. వెనుకబడిన సరిహద్దు జిల్లాల అభ్యర్థులందరికి న్యాయం చేయాలన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ప్రకటన రాకపోవడంతోనే నెల రోజులుగా సరిగ్గా అన్నం తినకుండా అనారోగ్యంతో నారాయణఖేడ్‌లో మృతి చెందిన రామకృష్ణది ప్రభుత్వ హత్యేనన్నారు.అదిగో డీఎస్సీ, ఇదిగో డీఎస్సీ అంటూ ప్రభుత్వం కాలయాపన చేయడం కారణంగా ఎంతో మంది నిరుద్యోగులు డీఎస్సీ ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారన్నారు.అనంతరం విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా డీఎస్సీని నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. మహేష్, మక్సూద్,రాములు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల ప్రదర్శన



సంగారెడ్డి క్రైం:ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం సంగారెడ్డి పట్టణంలో జానపద కళాకారులు ఐబీ అతిథి గృహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో కళాకారులు వారి కళలను ప్రదర్శించారు.



ప్రారంభానికి సిద్ధం

మండల పరిధిలోని పెద్దాపూర్లో రూ.20లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది.కార్యాలయం లోపల సర్పంచ్ ఛాంబర్, సభ్యుల సమావేశం మందిరాన్ని అన్ని హంగులతో ప్రత్యేకంగా నిర్మించారు. -సదాశివపేట రూరల్ (సంగారెడ్డి)

కాలువలు శుభ్రం చేయించాలి

డయల్ 'యువర్ కమిషనర్'కు ప్రజల ఫిర్యాదు

సంగారెడ్డి టౌన్ : పట్టణంలోని వీరభద్ర నగర్ పరిధిలో మురుగు కాలువ జామ్ అయిందని, వెంటనే శుభ్రం చేయించాలని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్ కార్యక్రమం సోమవారం పరిష్కారం సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఫోన్ ఇన్ లో మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి పట్టణ ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. శివాజీ నగర్ పరిధిలో వీధి దీపాలు వెలగడం లేదని మరమ్మతులు చేపట్టి కొత్త లైట్లు వేయించాలని కాలనీవాసి రఘు రామ్ కోరారు . బాలాజీనగర్ పరిధిలో మురుగు కాలువను వెంటనే శుభ్రం చేయించాలని నర్సిములు తెలిపారు . గణేష్ నగర్ పరిధిలోని బ్యూటీ పార్లర్ వద్ద నూతన డ్రెయిన్ నిర్మించాలని సాయి కృష్ణ కోరారు . కేశవరెడ్డి పాఠశాల వద్ద స్ట్రీట్ లైట్ వెలగడంలేదని కొత్తది వేయాలని కానీవాసులు కోరారు. నవోదయ కాలనీ పరిధిలో లైటు తోపాటు రోడ్డు వేయించాలని స్థానికులు కోరారు . సాయినగర్ పరిధిలో సీసీ రోడ్డు వేయించాలని లక్ష్మణ్ కోరారు. బృందావన్ కాలనీ పరిధిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రాంచందర్ ఫిర్యాదు చేశారు.బాలాజీ నగర్ లో మంచినీరు రావడం లేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగాగా ఉన్నందున రోడ్లు వేయించాలని కాలనీవాసి విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. 21వ వార్డులో రోడ్లు గుంతలు పడి ఇబ్బందికరంగా ఉన్నదని రోడ్లు వేయించాలని వజీర్ బేగ్ కోరారు.

సీసీ రోడ్డు వేయాలి



నీటిలో నిలబడి నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

సంగారెడ్డి టౌన్:రామచంద్రారెడ్డి నగర్ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు గడుస్తునాన్నా మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం పట్టణ కార్యదర్శి యాదవరెడ్డి తదితరులు పేర్కొన్నారు. రోడ్లు గుంతలు పడి ఇబ్బందికరంగా మారిందని వెంటనే కాలనీ పరిధిలో సీసీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నీరు చేరిన చోట కాలనీవాసులతో కలిసి నిలబడి నిరసన వ్యక్తం చేశారు. యాదవరెడ్డి మాట్లాడుతూ కాలనీ సమస్యలపై అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాలనీని అభివృద్ధి చేసి సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులు, పాలకవర్గం చొరవ చూపాలన్నారు.లేని పక్షంలో ప్రజలను ఐక్యం చేసి ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో పట్టణకమిటీ సభ్యులు మహబూబ్‌ఖాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన రోడ్డు

హత్నూర(సంగారెడ్డి):ప్రధాన రహదారిపై కొత్తగా నిర్మిస్తున్న కల్వర్టు సమీపంలో తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కొట్టుకుపోయింది. దీంతోవాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సిరిపుర గ్రామశివారులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జోగిపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై కల్వర్టును నూతనంగా నిర్మించేందుకు గత ఏడాది తవ్వేశారు .కాని నేటికి కల్వర్టు నిర్మాణం పనులు పూర్తి కాకపోవడం వల్ల పక్కనుంచి వేసిన తాత్కాలిక మట్టి రోడ్డు నీరు వరదతో కొట్టుకుపోయింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో స్థానికులు కొంత మంది జేసీబీతో మట్టి వేయడంతో తిరిగి ఇబ్బందిగానే వాహనాలు రాకపోకలు సాగుతున్నాయి. కల్వర్టు నిర్మాణం పనులను సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏడాదిగా పనులు వేగవంతం చేయడం లేదని దీంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.

Zone Guide

30న మున్సిపల్ ప్రత్యేక సమావేశం

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశ మందిరంలో ఈనెల 30న ఉదయం 11 గంటలకు కాంట్రాక్ట్, ఫ్యానల్ కమిటీల ఎన్నిక గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్ ఆభ్‌ఖాన్ తెలిపారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

కొండాపూర్(సంగారెడ్డి): నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యక్తల సమావేశాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ప్రభు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రానున్నారని, కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అమరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

సదాశివపేట:(సంగారెడ్డి): విద్యుత్ ఆమరవీరుల స్ఫూర్తితో పాలకవర్గాలపై ఉద్యమించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు, సోమవారం పట్టణ సీపీఎం కార్యాలయంలో విద్యుత్ పోరాటంలో మరణించిన అమరులకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సంస్కరణల్లో భాగంగా ప్రజలపై భారాలు వేసే విధానాలు ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు.

ఇంటర్వ్యూ



అంశం: గ్రంథాలయం

తారాసింగ్
గ్రంథపాలకుడు



ప్రశ్న: గ్రంథాలయంలో ఎలాంటి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి?
జవాబు: భాష నిఘంటువులు, నవలలు, చిన్న పిల్లలకు, నిరుద్యోగులకు సంబంధించిన పుస్తకాలు, దిన, పక్ష, మాస పత్రికలు అందుబాటులో ఉన్నాయి.
ప్రశ్న: ప్రతి రోజు గ్రంథాలయానికి ఎంతమంది పాఠకులు వచ్చి సద్వినియోగించుకుంటున్నారు?
జవాబు: 140 మంది వరకు పాఠకులు వస్తున్నారు
ప్రశ్న: గ్రంథాలయంలో తగినన్ని వసతులు ఉన్నాయా?
జవాబు: సౌకర్యాలు లేవు, కూర్చునేందుకు కర్చీలు స్థలం లేదు, ఉన్న భవనం పుస్తకాలకే సరిపోవడం లేదు, ఉన్న భవనం కూడ వర్షం వస్తే ఊరుస్తోంది. రీడింగ్ రూమ్ ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉంది. మూత్రశాలలు లేక పాఠకులు ఇబ్బంది పడుతున్నారు, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గేటు గోడ కూలింది.
ప్రశ్న: గ్రంథాలయంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు, పుస్తకాలు ఎన్ని ఉన్నాయి.
జవాబు: గ్రంథాలయంలో 1096 మంది సభ్యులు ఉండగా అన్ని రకాల పుస్తకాలు 16,119 ఉన్నాయి
ప్రశ్న: పాఠకుల సంఖ్య పెంచుటకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.
జవాబు: పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నిర్వమించి గ్రంథాలయాన్ని సద్వినియోగించుకుంటే పోందే ప్రయోజనాల గురించి వివరించి చైతన్యం చేస్తున్నాం, ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగించుకోవాలి.

-సదాశివపేట(సంగారెడ్డి)

సాక్షి
సంగారెడ్డి | మంగళవారం |
ఆగస్టు | 29 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ 264 Assistant & Assistant Manager Posts at LIC HFL
→ IBPS RRBs Officers & Assistants Online Practice Tests
→ OU: BE (CBCS) II Sem. (Main) & I Sem. (Supply) Results

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx

Send your Feedback to..sakshieducation@gmail.com

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. ఆల్ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

7. 'దృశా తంతువులు' (Optical fibres) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాతి ప్రతులు

9. ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్తును (AC)ను ఏకముఖ విద్యుత్తుగా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?





1) క్రైట్రాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సొలినాయిడ్

13. వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలీన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటీన్

17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యూలోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యూలోజ్ ఎసిటేట్

18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాంతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.
Start with the larger integer, that is 225.
Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$
Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$
We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$
The remainder has now become zero, so our procedure stops.
Since the divisor at this stage is 45.
∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer. We apply the division lemma with a, b= 3
Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$
Which can be written in the form 3m
Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$
Which can be written in the form 3m+1.



Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$
$= (9p^2 + 12p + 3) + 1$
$= 3(3p^2 + 4p + 1) + 1$
Which can be written in the form 3m+1.
∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as $x = p_1p_2...p_n$, where $p_1, p_2,... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$
$= 2^2 \times 3^1 \times 13^1$
$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$
$= 3^2 \times 5^2 \times 17$


1. Express each of the following number as a product of its prime factors.
i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$
ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.
If n = 1, then $6^n = 6^1 = 6$
If n = 2, then $6^n = 6^2 = 36$
If n = 3, then $6^n = 6^3 = 216$ ....
From the above, we can say that 6^n can be end with 6 only.
∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.
$z = 5 \times 7 = 35$
$y = 2 \times z = 2 \times 35 = 70$
$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా కైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వ వార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

- సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం
- కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

సంగారెడ్డిక్రైం/కొండాపూర్(సంగారెడ్డి): కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువలా వచ్చాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి వినతులు వచ్చాయి. వారి నుంచి కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్, డీఆర్‌ఓ రఘురాంశర్మ వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

పింఛన్ ఇప్పించాలి



వికలాంగుల కోటాలో మాకు పింఛన్ ఇప్పించాలనీ సదరం సర్టిఫికెట్‌లో అర్హత ఉన్నప్పటికీ అధికారులు పింఛన్ ఇవ్వడం లేదు. ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. వికలాంగురాలిని కావడంతో ఏ పని చేయలేక పోతున్నా. అధికారులు వెంటనే స్పందించి పింఛన్ ఇప్పించాలనీ కోరుతూ నా భర్తతో పాటు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి విజ్ఞప్తి చేశా.

– ఇందిర, రొయ్యపల్లి, హత్నూర(మం.)



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్

గ్రామంలోనే పింఛన్‌లు ఇవ్వాలి



దేవులపల్లి మదిర గ్రామం నుంచి గ్రామ పంచాయతీ మాసాన్‌పల్లికి పింఛన్‌ల కోసం రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లడం నాలాంటి వికలాంగులకు, వృద్ధులకు చాలా ఇబ్బందిగా వుంది. అధికారులు స్పందించి మా గ్రామంలోనే పింఛన్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

– సంగమేశ్వర్, దేవులపల్లి,కల్హేర్(మం.)

న్యాయం చేయండి



రాజీవ్‌గృహకల్పలో పదిమందిమి 2008లో ఒక్కొక్కరం రూ. 49 వేలు ప్రభుత్వానికి చెల్లించాం. ఇప్పటివరకు రాజీవ్ గృహ కల్పలో ఇల్లు కేటాయించలేదు. ప్రత్యామ్నాయ మార్గం కూడా చూపడం లేదు. 2008 నుంచి అధికారుల చుట్టూ తిరిగినా కనికరించడం లేదు. ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలి.

- మంజుల,శశికళ, సంగారెడ్డి

నష్ట పరిహారం ఇప్పించాలి

హత్నూర మండలం తుర్కల ఖానాపూర్‌లోని హాస్టల్ సమీపంలో జేసీబీ గుంతలో పడి తమ కొడుకుతోపాటు మరో ఇద్దరు పిల్లలు మృతి చెందితే అప్పటి అధికారులు నష్ట పరిహారం కింద ఒక్కొక్కరికి మూడెకరాల భూమి, ఇంటి స్థలం ఇస్తామనీ హామీ ఇచ్చి సుమారు 5 సంవత్సరాలు పూర్తవుతున్నా నేటికీ నష్ట పరిహారం ఇవ్వలేదు. ఇప్పటికై నా అధికారులు స్పందించి నష్ట పరిహారాన్ని అందించాలి.

– లక్ష్మయ్య, అంగడిపేట, సంగారెడ్డి



నా భూమి నాకు అప్పగించండి

చిట్కుల్ గ్రామంలో నాకు సంబంధించిన సర్వే నెం 371లో ఒక ఎకరం 2 గుంటల భూమిని గ్రామంలోని కొందరు ప్రజలు ఆక్రమించుకున్నారు. న్యాయం చేయాలనీ హైకోర్టును ఆశ్రయిస్తే భూమిని అప్పగించాలనీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అయినా అధికారులు మాత్రం స్పందించడం లేదు. అధికారులు స్పందించి నా భూమిని వెంటనే అప్పగించాలి – రెడ్డిగారి నవాజ్‌రెడ్డి, చిట్కుల్, పటాన్‌చెరు(మం.)



ఉపాధి చూపించండి,

వికలాంగుడినైనా నేను డిగ్రీ పూర్తి చేశాను.ఎలాంటి ఉపాధి లేక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది.అధికారులు స్పందించి బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు అందించి జీవనోపాధి కల్పించాలనీ కోరుతూ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశా.



– శ్రీనివాస్, జహీరాబాద్

ఏడాది గడిచినా సర్వే చేయలేదు

నాలుగు ఎకరాల భూమిని సర్వే కోసం సంవత్సరం కింద దరఖాస్తు చేసుకున్నా. ఇప్పటి వరకు అధికారులు సర్వే చేయలేదు. ఏడాది కాలంగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందించడం లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వే చేయాలి.

– మాణిక్యాలరావు, బోర్గి, కంగ్టి(మం.)

స్థలాన్ని కేటాయించండి

గతంలో ఉపాధి నిమిత్తం బ్యాంకు సహాయంతో ప్రభుత్వ అనుమతితో చిన్న పాటి కిరాణదుకాణాన్ని నిర్వహించేవాడిని. రోడ్డు విస్తరణలో భాగంగా కిరాణ దుకాణం డబ్బాను అధికారులు తొలగించారు. దీంతో వికలాంగుడైన నాకు జీవనోపాధి కష్టంగా మారింది. గత సంవత్సరం నుంచి కిరాణ దుకాణం కోసం స్థలాన్ని కేటాయించాలని అధికారులకు విన్నవించినా ఎలాంటి స్పందన లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాన్ని కేటా యించాలి.

– రాజు, న్యాల్‌కల్



పరిహారం ఇప్పించాలి

మా వద్ద నుంచి ప్రభుత్వం అసైన్డ్ భూమిని తీసుకొని పరిహారం ఇవ్వ లేదు. దీంతో నా భర్త వెంకటపతిరావు మనస్థాపం చెంది ప్రజావాణికి పురుగుల మందు తాగి వచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నా భర్త మృతి చెందడంతో కుటుంబపోషణ ఇబ్బందిగా మారింది. ఇకనైనా కలెక్టర్‌గారు మా నుంచి తీసుకున్న భూమికి నష్ట పరిహారం చెల్లించి మా కుటుంబాన్ని ఆదుకోవాలి.

– స్వాతి, సంగారెడ్డి

ఇళ్లు మంజూరు చేయాలి



ఇళ్లు లేకపోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. అధికారులు మాపై కనికరించి ప్రభుత్వం చేపట్టిన డబుల్‌బెడ్రూం ఇళ్లలో వికలాంగుల కోటా ద్వారా ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్‌కు విన్నవించారు.–వెంకటేశ్వరమ్మ, అమృత్, వికలాంగులు

మత్స్యశాఖలో సభ్యత్వం కల్పించాలి

మత్స్యశాఖ సహకార సంఘంలో సభ్యత్వం కోసం మత్స్యసహకార శాఖ అధికారికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నా అధికారులు మాత్రం కొత్త వారికి సభ్యత్వం కల్పించడం లేదు. కొడకంచిలో6, ఊట్లలో 60 మంది వున్నాం.

– సంజీవ, కొడకంచి, జిన్నారం(మం)

జిల్లాస్థాయి గణితం క్విజ్‌లో విద్యార్థుల ప్రతిభ

- ప్రథమస్థానంలో నిలిచిన ఖేడ్ విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు
- సిర్గాపూర్‌కు తృతీయస్థానం

నారాయణఖేడ్: గణితం క్విజ్ పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన నారాయణఖేడ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం వారు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో కలెక్టర్‌ను కలుసుకున్నారు. సోమవారం జిల్లాస్థాయిలో నిర్వహించిన గణితం క్విజ్ పోటీల్లో పాఠశాలలో 7వ తరగతి ఇంగ్లిష్ మీడియం చదువుతున్న హరిశ్చంద్ర ప్రసాద్, పల్లవి, తెలుగుమీడియం చదువుతున్న వంశీవర్ధన్, 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న సతీష్ సెప్టెంబర్ 5వ తేదీన సంగారెడ్డిలో జరిగే కార్యక్రమంలో కలెక్టర్‌చే రూ.10వేల క్యాష్‌ప్రైజ్ అందుకోబోతున్నట్లు పాఠశాల హెచ్‌ఎం అశోక్ కుమార్, గణితం ఉపాధ్యాయులు పి.సిద్ధారెడ్డిలు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను అందుకు కారణమైన గణితం ఉపాధ్యాయుడు సిద్ధారెడ్డిని కలెక్టర్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండల కేంద్రమైన సిర్గాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకి చెందిన విద్యార్థులు జిల్లాస్థాయిలో 6,7 తరగతుల వారికి సోమవారం సంగారెడ్డిలో నిర్వహించిన గణితశాస్త్ర క్విజ్‌లో ప్రతిభ కనబర్చి మూడోస్థానంలో నిలిచారు. పాఠశాలకు చెందిన మానస(6వ), మశ్చెందర్(7వ), విఠల్‌రావు(7వ),శివకుమార్(7వ) లు ఈ నెల 24న నారాయణఖేడ్‌లో డివిజన్ స్థాయిలో రెండోస్థానం పొంది జిల్లా స్థాయికి అర్హత సాధించారు. జిల్లాస్థాయిలో మూడోస్థానం రావటం పట్ల విద్యార్థులను హెచ్‌ఎం గురునాథ్ గణితశాస్త్ర ఉపాధ్యాయుడు రహీం అభినందించారు.

రక్షణ కల్పించండి

సంగారెడ్డిక్రైం: తనభర్త పేరు మీద మల్కాపూర్ చౌరస్తా సమీపంలో 300 గజాల స్థలం కొన్నామని, మున్సిపల్ పర్మిషన్ తీసుకొని రెండు షటర్లను నిర్మించామని, అయితే కొంత మంది వ్యక్తులు ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ, తమను చంపుతామనీ బెదిరిస్తున్నారని, తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతూ ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజావిజ్ఞప్తుల దినంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు ఎస్పీకి నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవించారు.

- ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకునేందుకు తమ తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో ఇంట్లో నుంచి వెళ్ళిపోయి గుడిలో పెళ్లి చేసుకున్నామని, ఈ విషయం తెలిసిన తమ తల్లిదండ్రులు చంపుతామనీ బెదిరిస్తున్నారనని, వారి నుంచి రక్షణ కల్పించాలనీ పుల్‌కల్ మండలానికి చెందిన ఓ యువతి ఎస్పీకి విన్నవించింది.
- తమ తల్లిదండ్రులు 2006లో కట్నకానుకలు ఇచ్చి పెళ్లి చేశారనీ, తమ పిల్లలు పుట్టిన తరువాత భర్త తాగుడుకు బానిసై అదనపు కట్నం తీసుకురావాలనీ ఇంటి నుంచి గెంటివేశారనీ తనకు న్యాయం చేయాలనీ జహీరాబాద్ మండలానికి చెందిన ఓ మహిళ ఎస్పీని వేడుకుంది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజావిజ్ఞప్తుల దినంలో ఫిర్యాదుల వెల్లువ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

సాక్షి సంగారెడ్డి
మన జహీరాబాద్
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



అథితి గృహం... అథోగతి

కోహీర్(జహీరాబాద్): మండల కేంద్రమైన కోహీర్‌లో మూడున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన ఆర్అండ్‌బీ అతిథి గృహం నిరుపయోగంగా ఉంది. సకాలంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్ధంగా ఉంది. అతిథి గృహంలోని ఫర్నీచర్ పూర్తిగా పాడైపోయింది. నిర్వాహణ కొరవడి దుమ్ము కొట్టుకుపోయి చెత్తతో నిండిపోయింది. గత పదేళ్లుగా వృథాగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా మండలానికి వచ్చిపోయే ప్రముఖులు, ప్రజాప్రతినిధులు అసౌకర్యానికి గురవుతున్నారు. కోహీర్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం పక్కన ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో 2 అక్టోబర్ 1972లో అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎం.బాగారెడ్డి ఆర్అండ్‌బీ ఈ గృహానికి శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తి చేసుకొన్న భవనానికి 10 నవంబర్ 1981లో మంత్రిగా ఉన్న ఎం.బాగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రెండున్నర దశాబ్దాలపాటు అతిథి గృహం అతిథులకు అతిథ్యం ఇచ్చింది. గత దశాబ్దకాలంగా ని ర్వాహణ కరువై వృథాగా మారింది. స కాలంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో శిథిలావస్థకు చేరుకొంది. ప్ర స్తుతం మరమ్మతులు చేసినా ప్రయోజ నం లేని పరిస్థితి నెలకొంది. అతిథి గృ హంలో ఉన్న ఫర్నిచర్, మంచాలు, టీ పాయ్, డిన్నర్ టేబుళ్లు, కుర్చీలు మయమైపోయాయి. నిర్వాహణ కొరవడడంతో చెత్తచెదారంతో నిండిపోయింది. పరిసరాలు అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. అతిథి గృహ నిర్వాహణ సక్రమంగా ఉన్న సమయంలోనే అంతంతమాత్రంగా ఉన్న అతిథుల రాక పూర్తిగా తగ్గిపోయి నిరూపయోగంగా మారింది. ఐదేళ్ల క్రితం గ్యాంగ్ మెన్ అథితి గృహం బాధ్యతలు నిర్వహించేవారు. అయితే గ్యాంగ్ మెన్ పదవి విరమణ చేసిన తరువాత అతిథి గృహాన్ని నిర్వహించే వారు లేక పరిసరాలు పూర్తిగా చెత్తచెదారంతో నిండిపోయాయి. అతిథి గృహం లోపలి గదులు సైతం దుమ్ముదూళి నిండిపోయింది. ముఖ్యంగా ప్రముఖ రాజకీయ నాయకులు తప్పనిసరి పరిస్థితుల్లో స్థానిక నాయకులు, కార్యకర్తల ఇళ్లలో విశ్రాంతి తీసుకోవాల్సి వస్తోంది. నాయకుల ఇళ్లలో షెల్టరు తీసుకోవాల్సి రావడంతో కార్యకర్తల మధ్య విభేదాలు తలెత్తుతున్నాయి. అతిథి గృహం లేక అధికారులు కార్యాలయాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. అతిథి గృహానికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవా ల్సిన అవసరం ఎంతైన ఉంది. అతిథి గృహం శిథిలమై నిరుపయోగమైనట్లు ఉన్నతాధికారులకు రిపోర్టు పంపామని వారి సూచనల కోసం ఎదురు చూస్తున్నామని అర్అండ్‌బీ అధికారులు పేర్కొంటున్నారు.



నిరుపయోగంగా ఉన్న ఆర్అండ్‌బీ అతిథి గృహం



జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ వెళ్లే రోడ్డుకు డ్రైనేజీ కాలువపై వేసిన స్లాబ్ కూలింది. దీంతో రాక పోకలు సాగించేందుకు ఇబ్బందిగా మారింది. రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి శాంతినగర్‌లోకి వెళ్లే ప్రధాన రోడ్డుపై స్లాబ్ కూలిపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్లాబ్‌ను నిర్మించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

న్యూస్ బాక్స్

చిన్నారులకు రుబెల్లా టీకాలు

ఝరాసంగం రూరల్ (జహీరాబాద్): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నాలకు తట్టు వ్యాధి ప్రబలకుండా రుబెల్లా టీకాలు వేస్తున్నట్లు ఏఎన్ఎం శశికళ తెలిపారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మాచునూర్, బోపన్‌పల్లి, కుప్పానగర్, బర్ధీపూర్, వనంపల్లి, మేదపల్లి, గినియార్‌పల్లి, ఎల్గొయి, ఈదులపల్లి, దెవరంపల్లి, ఏడాకులపల్లి తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మహారాణి, ఆశకార్యకర్త బుజ్జమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



రుబెల్లా టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

రేషన్ బియ్యం కోసం లబ్ధిదారులు పడిగాపులు

ఝరాసంగం రూరల్ (జహీరాబాద్): మండలంలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారులకు రేషన్ బియ్యం రావడం లేదని తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాశారు. సోమవారం ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయానికి గుంతమర్పల్లి, వనంపల్లి తాండ, బీడెకన్న, కొల్లూర్ గ్రామాలకు చెందిన వారు ఎంఆర్వో కార్యాలయానికి వచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారుల కోసం వేచి చూశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన లబ్ధిదారులు మాట్లాడుతూ.. తమకు బియ్యం రావడం లేదని, ఆధార్ కార్డు నమోదు కాలేదని, మిషన్ పనిచేయడం లేదని డీలర్లు అంటున్నారని, అధికారులకు సమస్య చెప్పదామంటే వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



కార్యాలయానికి వచ్చిన లబ్ధిదారులు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

విమోచన దినాన్ని అధికారికంగా జరపాలి

కోహీర్(జహీరాబాద్): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని భారతీయ జనతాపార్టీ మండల శాఖ నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. నిజాం సర్కార్ ఆధీనంలోని మహారాష్ట్ర, కర్ణాటకల్లోని ప్రాంతాల్లో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ 17 సెప్టెంబర్‌న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వ అధికారికంగా విమోచన దినోత్సవాన్ని చేపట్టకపోతే భారతీయ జనతాపార్టీ తహసీల్ కార్యాలయంపై జెండాను ఎగురవేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, నాయకులు రామాగౌడ్, శివకుమార్, నర్సింలు, వైద్యనాథ్, చంద్రశేఖర్, ప్రదీప్, శ్రీశైలం మల్లేష్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎం.బక్కయ్య(75) సోమవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. సూపర్ బజార్ చైర్మన్‌గా, నిజాం చక్కెర కర్మాగారం డైరెక్టర్‌గా ఆయన పని చేశారు. సాయంత్రం పట్టణ శివారులోని హిందూ స్మశాన వాటికలో నిర్వహించిన అంత్యక్రియల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం, రాయికోడ్ మండల సీనియర్ నాయకుడు మల్లికార్జున్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న దళితులు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని బసంత్‌పూర్ సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఓ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు న్యాల్‌కల్‌లో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో ఉదయం స్థానిక బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. దళితుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌కుమార్, జీవన్, రమేష్, దేవదాస్, సంపత్, ప్రకాశ్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పనులు పూర్తి చేయాలి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని వడ్డి గ్రామానికి గల రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేయాలి. రాంతీర్థ్–బీదర్ రోడ్డు నుంచి గ్రామానికి వచ్చే సుమారు అర కిలో మీటరు రోడ్డు పనులు అసంపూర్తి ఉండడం వలన ఇబ్బందులు పడుతున్నాం. మూడేళ్ల క్రితం డప్పూర్ నుంచి గ్రామానికి రోడ్డు వేశారు. కాని అర కిలో మీటరు మేర రోడ్డు పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రోడ్డు అధ్వానంగా మారి ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలి.



– నందేశ్వర్, వడ్డి

12

మన జహీరాబాద్

సాక్షి సంగారెడ్డి

మంగళవారం । ఆగస్టు । 29 । 2017



వెండితెర



లై: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
వివేకం: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
జయ జానకి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

పట్నంలో షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ



జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లో సోమవారం షార్ట్ ఫిల్మ్ చిత్రీకరించారు. జహీరాబాద్ ప్రాంతానికి చెందిన యువకులు 'నిరుద్యోగి' అనే షార్ట్ ఫిల్మ్ రూపొందిస్తున్నారు. ఈ మేరకు ఉత్తమ్ గార్డెన్‌లో పూజా కార్యక్రమాలను నిర్వహించగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరోత్తం హాజరయ్యారు. హీరోగా మోహన్, హీరోయిన్‌గా ఉమ మహేశ్వరి, డైరక్టర్‌గా ఎం.కుమార్, కెమెరామెన్‌గా జి.చంద్రశేఖర్‌లు వ్యవహరిస్తున్నారు. నిరుద్యోగి ఎదుర్కొనే సమస్యల కథనంతో ఈ షార్ట్ ఫిల్మ్ చేస్తున్నట్లు డైరక్టర్ కుమార్ తెలిపారు. - జహీరాబాద్ టౌన్

మొక్కలు నాటిన మోర్చా మహిళలు



బీజేపీ మహిళా మోర్చా నాయకులు

జహీరాబాద్: దీన్ దయాళ్ శత జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో మహిళలు మొక్కలు నాటారు. ఆదివారం జహీరాబాద్ సమీపంలోని న్యాల్‌కల్ మండలం రేజింతల్ గ్రామంలోని శ్రీ సిద్ధివినాయక ఆలయం ప్రాంగణంలో మహిళామోర్చ రాష్ట్ర కార్యదర్శులు గోదావరి అంజిరెడ్డి, సరళ, జిల్లా అధ్యక్షురాలు అరుణ కౌశాస్, మాజీ ఎమ్మెల్సీ టి.లక్ష్మారెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి ఎం.శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్ నాయకులు పాల్గొని మొక్కలు నాటారు.

విద్యార్థులకు నిర్మాణాత్మక పరీక్షలు

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నిర్మాణాత్మక అంచన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్స్‌పాల్ రియాజొద్దీన్ పేర్కొన్నారు. సోమవారం ఝరాసంగంలోని ఆదర్శ పాఠశాల్లో చదువుతున్న 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్మాణాత్మక అంచన పరీక్షలు నిర్వహించారు. ప్రతి మాసంలో ఈ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల నైపుణ్యత తెలుసుకోని దాని అనుగుణంగా విద్యాబోధన చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుర్యానారయాణ, సురేందర్, నర్సింహులు, అశోక్, శ్రీలేక, భారతీ, ముబిన్ పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): అధికారులు సక్రమంగా ప్రజావాణిలో పాల్గొనక పోవడం, వచ్చిన దరాఖాస్తుల దారుల సమస్యలను తీర్చకపోవడం వలన ప్రజావాణికి స్పందన కరువైంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఒక్క దరాఖాస్తుకుడా రాలేదు. పూర్తి స్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరుకాక పోవడం వల్ల ప్రజల నుంచి ప్రజావాణికి ఆదరణ కరువైంది. ఇప్పటి వరకు స్వీకరించిన దరాఖాస్తు దారుల సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



జహీరాబాద్ టౌన్: కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు



ఝరాసంగం: వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీచర్ ఆర్గనైజేషన్ జేఏసీ జహీరాబాద్ నాయకులు కలెక్టర్ మాణిక్‌రాజ్ కణ్ణన్‌కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా జేఏసీటీఓ నాయకుడు రాంతీర్థం నర్సింలు మాట్లాడుతూ సీపీఎం విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే సీపీఎస్‌ను రద్దు చేయడానికి సీఎం దృష్టి కేంద్రికరించడంలేదన్నారు.

ఎంపీడీఓకు వినతి...

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం రద్దు చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు శ్రీధర్ స్వామి కోరారు. సెప్టెంబరు 1న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే ధర్నాలో పాల్గొనేందుకు అనుమతి కోరుతూ సోమవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఎంపీడీఓ ఎల్లయ్య, ఈఓపీఆర్డీ సాయిబాబాలకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబరు 1న సంగారెడ్డిలో నిర్వహించే ధర్నాలో పాల్గొంటామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన దారిలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, శివశంకర్, రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, నాగరాజు, అశోక్‌కుమార్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం



ప్యాలవరం ప్రాజెక్ట్ చెరువు నిండడంతో వరద నీరు

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలంలోని ఝరాసంగం, కుప్పానగర్, పోట్‌పల్లి, జీర్లపల్లి, పాల్వవరం, ఈదులపల్లి, మేదపల్లి, ఏడాకులపల్లి, జానేగావ్, గుంతమర్పల్లి, తుమ్మన్‌పల్లి, కప్పాడ్, వనంపల్లి, బర్దీపూర్, కృష్ణాపూర్, నర్సాపూర్, కమాల్‌పల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు, కయ్యాలు, చెక్‌డ్యాంలు పొంగి పోర్లాయి. జీర్లపల్లిలోని పాలవరం ప్రాజెక్ట్ చెరువు నిండి అలుగు పొంగి పోర్లడంతో గత వర్ష కాలంలో వరద తాకిడికి వంతెన కొట్టుకుపోవడంతో అప్పట్లో తాత్కలిక రోడ్డు పైపులు వేశారు. శనివారం రాత్రి 5.2 సెంమీ వర్షపాతం నమోదు అయినట్లు డిప్యూటీ తహసీల్దార్ బలరాం తెలిపారు.

Zone Guide

నేడు పల్లకి సేవ ఊరేగింపు

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామంలో మంగళవారం మల్లికార్జున స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆల య కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసం ముగింపు సందర్భం గా పెద్ద ఎత్తున పల్లకి సేవ ఊరేగింపు నిర్వహిస్తామన్నా రు. జహీరాబాద్ ప్రాంతంతో పాటు కర్ణాటక నుంచి భక్తులు తరలివస్తారన్నారు. ఈ సందర్భంగా భజనలు, కీర్తనలు, అన్నదానం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

నేడు ఐఎంఏ వైద్యులతో ఎమ్మెల్యే గీతారెడ్డి సమావేశం

జహీరాబాద్: పట్టణంలోని సాయింరాం రెసిడెన్సిలో ఈనెల 29న వైద్యులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మధ్యాహ్నం 2:30 గంటలకు జరిగే ఆల్ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ సమావేశానికి ఐఎంఏ వైద్యులను ఆహ్వానించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులతో స్థానిక ఎమ్మెల్యే జె.గీతారెడ్డి సమావేశం అవుతారని వివరించారు. గీతారెడ్డి ఏఐపీసీ సౌత్‌జోన్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైనందున ఈ మేరకు సమావేశం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. కార్యక్రమానికి వైద్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

ఇంటర్వ్యూ



రాజు
అంశం: బ్యాంకింగ్ సేవలు
డీసీసీబీ మేనేజర్, జహీరాబాద్

సాక్షి: జిల్లా కోఆపరేటివ్ సహకార బ్యాంక్ ద్వారా రైతులకు ఎలాంటి సేవలు అందుతున్నాయి?

మేనేజర్: డీసీసీబీ బ్యాంక్ రైతుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తుంది. బ్యాంక్ ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నాం. ముఖ్యంగా పంట, వ్యాపారం తదితర రుణాలను మంజూరు చేస్తున్నాం.

సాక్షి: బంగారంపై కూడా రుణం ఇస్తారా?

మేనేజర్: బంగారంపై కొన్ని నిముషాల్లో రుణం అందచేస్తున్నాం. బంగారం రుణ పొందేవారు బ్యాంక్‌లో అకౌంట్ కలిగి ఉండాలి.

సాక్షి: రుణమాఫి డబ్బులను రైతుల ఖాతాలో జమచేశారా?

మేనేజర్: రైతుల ఖాతాలో డబ్బులు జమచేసే ప్రక్రియ కొనసాగుతుంది.

సాక్షి: ఇంత ఆలస్యం ఎందుకు జరుగుతుంది?

మేనేజర్: సొసైటీల నుంచి కార్యదర్శులు లిస్టు అందచేయాలి, జాబితా వచ్చిన వెంటనే ఖాతాలో డబ్బులు వేస్తున్నాం. ఒకటి రెండు సొసైటీల్లో తప్పా మిగతా సొసైటీల్లో రైతుల ఖాతాల్లో డబ్బులను జమచేశాం.

సాక్షి: కొత్త రుణాలు మంజూరు చేస్తున్నరా?

మేనేజర్: తీసుకున్న రుణాలను సకాలంలో కట్టిన వారికి కొత్త రుణాలను మంజూరు చేస్తున్నాం.

సాక్షి: బ్యాంక్‌లో లాకర్ సౌకర్యం ఉందా?

మేనేజర్: జహీరాబాద్ బ్యాంచిలో లాకర్ సౌకర్యం ఉంది. కొంత డిపాజిట్ చేయిస్తే లాకర్ కేటాయిస్తాం?

సాక్షి: రైతులకు డెబిట్ కార్డులు ఇస్తున్నరా?

మేనేజర్: బ్యాంక్‌లో ఖాత ఉన్న ప్రతి రైతు కార్డులను పంపిణీ చేశాం.

సాక్షి: స్కాలర్‌షిప్ కోసం విద్యార్థులకు బ్యాంక్ ఖాతాలు ఇస్తున్నరా?

మేనేజర్: విద్యార్థులకు ఖాతాలు తెరుస్తున్నాం.

- జహీరాబాద్ టౌన్





మండల పరిధిలోని పీపడ్‌పల్లి గ్రామంలోని ప్రధాన రహదారి చిన్న పాటి వర్షానికే బురదమయంగా మారుతోంది. గ్రామస్తులు నడవటానికి కూడా వీలులేకుండా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డుకు మరమ్మతు చేయడంపై దృష్టి సారించడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

ఈ రోడ్లు చూడ తరమా!

- సీసీ రోడ్డుకు నోచుకోని రోడ్లు
- రాకపోకలకు ఇబ్బందులు
- రోడ్లన్నీ బురదమయం

జోగిపేట(అందోల్): నగర పంచాయతీ పరిధిలోని అందోల్‌లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఏ గల్లీ చూసినా రాళ్లు తేలి కనీసం ద్విచక్రవాహనం నడవలేని స్థితిలో ఉన్నాయి. ముఖ్యంగా గ్రామంలోని బాలుర ఉన్నత పాఠశాల పరిసర ప్రాంతాల్లోని రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉన్నాయి. పాఠశాలకు వచ్చే రహదారులు అన్ని కంకర తేలి ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా కనీసం మెటల్ రోడ్డుకు కూడా నోచుకోకుండా పోయాయి. నగర పంచాయతీలో నిధులు ఉన్నప్పటికి అభివృద్ధికి నోచుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టడంలేదు. నగర పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన జనాభా లేకపోవడంతో జోగిపేటకు ప్రక్కనే ఉన్న అందోల్ గ్రామాన్ని కలుపుకొని నగర పంచాయతీగా ఏర్పాటు చేశారు. కానీ అభివృద్ధి విషయంలో మాత్రం పట్టించుకోవడం లేదు అనడానికి అధ్వాన్నపు రోడ్లే నిదర్శనం. అధికారులు ఇంటిపన్నులు వసూలుపై పెట్టిన దృష్టి మౌళిక సదుపాయాలు కల్పించడంలో పెట్టడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అందోల్ నియోజకవర్గం, అందోల్ మండలం అన్న పేరు తప్ప అందోల్ గ్రామాభివృద్ధిలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం ఏర్పడుతుందన్న విమర్శలు ఉన్నాయి. గత కొద్ది కాలం క్రితం అక్కడక్కడ మురికి కాలువల నిర్మాణం జరిగింది. చాలా వరకు గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ప్రధాన రహదారి నుంచి రామాలయం రోడ్డు నుంచి పాఠశాల ప్రక్కన గల రోడ్డు పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది.



మసీదుల ఎదుట బురదమయంగా మారిన రోడ్డు

ప్రార్థనా మందిరాలకు వెళ్లే రోడ్డు అంతే...

హనుమాన్ మందిరం ముందు నుంచి ముస్లీంల మజీదులకు వెళ్లే రహదారి చిన్నపాటి వర్షం పడితే చాలు చిత్తడిగా మారుతుంది. రెండు మజీదులు ఎదురెదురుగానే ఉంటాయి. ఆ మజీదులకు వెళ్లాలంటే బురదలో నుంచే వెళ్లాల్సిన పరిస్థితి. చాలా కాలంగా ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నా నగర పంచాయతీ అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదు. అంతే కాకుండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులంతా ఈ రోడ్డు నుంచే పాఠశాలకు వెళ్లాల్సి ఉంటుంది. చిన్న పిల్లలైతే పలుసార్లు అదుపు తప్పి అందులో పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. కనిసం పాఠశాల గేట్ వరకు సీసీ రోడ్డుగా మారిస్తే బాగుంటుందని స్థానికులు అంటున్నారు.

సీసీ రోడ్డు వేయాలి..



సీసీ రోడ్డు లేకపోవడంతో పిల్లలు అదుపుతప్పి పడిపోతున్నారు. ప్రతిరోజు పాఠశాలకు వెళ్లే పిల్లలంతా ఈ రోడ్డు వెంటే వెళ్తారు. మురికి కాలువ కూడా పూర్తిగా నిర్మించకపోవడం వల్ల దోమలు వస్తున్నాయి. కల్వర్టు వరకు నిర్మించినట్లయితే నీరు ఇంటి ముందు నిలవకుండా ఉంటుంది. అధికారులు చర్యలు తీసుకోవాలి. **– అలివేణి, అందోల్**

పాఠశాల వరకు సీసీ రోడ్డు వేయాలి..



హనుమాన్ దేవాలయం ముందు నుంచి మసీదుల మీదుగా పాఠశాల గేట్ వరకు సీసీ రోడ్డు వేయాలి. పాఠశాలకు జిల్లా అధికారులు వస్తుంటారు. అయినా ఈ రోడ్డు విషయాన్ని గుర్తించడంలేదు. చిన్న పిల్లలకు మారి ఇబ్బందిగా ఉంది. వర్షం కురిసిందంటే నడవడం చాలా కష్టం అవుతుంది. ఈ చుట్టు ప్రక్కన అన్ని రోడ్లు మట్టి రోడ్లే ఉన్నాయి. **– నర్సమ్మ, అందోల్**

న్యూస్ బాక్స్

'విద్యుత్' అమరులకు ఘన నివాళి

మునిపల్లి(అందోల్): పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సీపీఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్ టీఆర్‌ఎస్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సోమవారం మునిపల్లి మండల కేంద్రంలో విద్యుత్ పోరాట అమర వీరుల వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపట్లో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని శాంతి యుతంగా ర్యాలీ నిర్వహిస్తే గత తెలుగుదేశం ప్రభుత్వం ముగ్గురిని పోలీస్‌లతో కాల్చి చంపించారాని గుర్తు చేశారు. 2000 సంవత్సరం పోలీస్ కాల్పుల్లో బాలకృష్ణ, రామస్వామి, విష్ణువర్దన్ రెడ్డి మృతి చెంది 17 సంవత్సరాలు అయిందన్నారు. వర్ధంతి సభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్, నాగరాజ్‌గౌడ్, చంద్రయ్యగౌడ్, శివన్న, నర్సింలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

రాయికోడ్(అందోల్): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంపీపీ బీ.వెంకట్‌రావ్ పాటిల్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాస్‌తో విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మోరట్గా సర్పంచ్ శ్రీనివాస్ రావ్ కులకర్ణి, సింగితం ఎంపీటీసీ సభ్యుడు శశికాంత్ పాటిల్, నాయకులు నాగిశెట్టి పాటిల్ తదితరులు ఉన్నారు.

తుదిదశకు చేరిన మరుగుదొడ్ల సర్వే

రాయికోడ్(అందోల్): మండలంలోని ఆయా గ్రామాల్లో మరుగుదొడ్ల సౌకర్యంపై చేపట్టిన ఇంటింటి సర్వే తుదిదశకు చేరుకుందని ఎంపీడీఓ స్టెవెన్ లీన్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ సుభాష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సంగయ్య స్వామి, దుర్గయ్య, అనిత తదితరులు ఉన్నారు.

సమస్యలపై నిరంతర పోరాటం

పీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి రాజేందర్

వట్‌పల్లి(అందోల్): ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజెందర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మర్వెల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అథితులుగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీఆర్‌టీయూ ఉద్యమ పోరాటాల ఫలితంగానే గతంలో పలు వేతన సవరణలు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకునిగా నరోత్తం, అందోల్, అల్లాదుర్గ్ మండలాల పీఆర్‌టీయూ అధ్యక్షులు ఏ.మాణయ్య, జనార్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం..

మండల పీఆర్‌టీయూ అధ్యక్షునిగా బి.ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జి.ప్రభాకర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా కె.సిద్దేశ్వర్, కార్యదర్శిగా టి.నర్సింలు, మహిళ ఉపాధ్యాక్షురాలిగా కె.స్వప్నలను నియమించినట్లు రాజేందర్‌రావు తెలిపారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

పుల్‌కల్(అందోల్): సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని కొనసాగించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు మల్లీకార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని కోర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాల్‌పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవులు పెట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల పీఆర్‌టీయూ నాయకులు పాల్గొన్నారు.


రైతులను ఆదుకోవాలి

మునిపల్లి(అందోల్): రైతులకు రుణమాఫీ చేసి అదుకోవాలని ఎంపీపీ ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్ డిమాండ్ చేశారు

లోకల్ వాయిస్

రోడ్డు ఏర్పాటు చేయాలి

మునిపల్లి(అందోల్): మండలంలోని పిల్లోడి, పెద్దలోడి, గార్లపల్లి, మక్త క్యాసారం, చీలపల్లి, కల్లపల్లి బేల్లూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాల లింకు రోడ్ల స్థానంలో బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి. కంకర తెలిన రోడ్డుతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకర తెలిన రోడ్డుకు మరమ్మతులు చేయలి. సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. రోడ్లకు ఇరు వైపుల ఎపుగా పెరిగిన ముళ్లపోదలను తొలగించాలి. **- గాజుల నరేశ్**



మునిపల్లిలో భారీ వర్షం

మునిపల్లి(అందోల్): మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం సాయంత్రం భారీ వర్షం పడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం పడగా సాయంత్రం భారీ వర్షం పడింది. గత సంవత్సరం పడిన వర్షాలకు తాటిపల్లి గ్రామ శివారులో డబ్బవాగు పొంగి పో ర్లింది. సంవత్సర కాలంగా డబ్బ వాగులో నీరు లేక ఎండిపోయింది. ఆదివారం పడిన వర్షంతో డబ్బవాగులో నీరు ప్రవహిస్తుంది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

12
మన అందోల్
సాక్షి సంగారెడ్డి
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



వెండితెర



ఫిదా:
మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి–2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



సీపీఎస్ విధానాన్ని రద్దు చే సి పాత పెన్షన్ వి ధానాన్ని అమలు చేయాలని మండ ల పంచాయతీ కా ర్యద ర్శుల సంఘం అధ్యక్షుడు సంగ య్య స్వామి అన్నారు. వచ్చే నెల 1న సామూహిక సెలవుకు సంబంధించి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి సోమవారం ఎంపీడీఓ స్టెవెన్‌లీన్‌కు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో కార్యదర్శులు దుర్గయ్య, రాజేందర్ పాటిల్, శాదుల్లా, లక్ష్మణ్, సంగారెడ్డి, అనిత, బాల కృష్ణారెడ్డి ఉన్నారు. – రాయికోడ్ (అందోల్)

Zone Guide

నేడు అంతారంలో రెవెన్యూ సదస్సు



మునిపల్లి(అందోల్): ఈ నెల 29న ఉదయం 10 గంటల నుంచి అంతారం గ్రామంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్‌ఓలు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారని తహసీల్దార్ పద్మావతి తెలిపారు. మండలంలోని అంతారం గ్రామానికి చెందిన రైతులు రెవెన్యూ సదస్సులో పాల్గొని పట్టాపాస్‌బుక్, ఆధార్, బ్యాంకు అకౌంట్ నంబర్లు ఇచ్చి సర్వే ఫారంపై సంత కాలు చేయాలని కోరారు.

సర్వేను త్వరగా పూర్తి చేయాలి

తహసీల్దారు స్వామి

వట్‌పల్లి(అందోల్):

రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సర్వేను త్వరగా పూర్తి చేయాలని తహసీల్దారు జె.స్వామి తెలిపారు. సోవారం వీఆర్ ఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 10 గ్రామాల్లో సర్వే పూర్తి అయిందన్నారు. మిగత గ్రామాల్లో కూడా రైతుల నుంచి పక్కా వివరాలు సేకరించి వాటిని సరిదిద్ది సరైన వివరాలతో కూడిన పత్రాలను లబ్ధిదారు లకు అందించి వందశాతం రెవెన్యూ సమస్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్, ఆర్ఐ రాజు, వీఆర్‌ఓలు సాయిలు, ఇసాక్, అంజయ్య, అక్బర్ తదితరలు పాల్గొన్నారు.

రూ.2.20 కోట్లతో హాస్టల్ భవనం

- అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్
- సంగుపేట వ్యవసాయ పాలిటెక్నిక్ భవనం ప్రారంభం

జోగిపేట(అందోల్): మీరంతా రైతులను నడిపేయంత్రా లుగా తయారై సమాజానికి ఉపయోగపడాలని అందోలు ఎమ్మెల్యే పి.బాబూమోహన్ అన్నారు. సోమవారం అందోలు మండలం సంగుపేట గ్రామం వద్ద రూ.1.90 లక్షలతో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల నూతన భవ నాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సుకృత్ అధ్యక్షత వహించారు. రూ.2.20 కోట్లతో హాస్టల్ భవనం నిర్మిస్తున్నారని, రూ.65 లక్షలతో ప్రహరిగోడ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కళాశాలలో ప్రభు త్వం నిర్ణయించిన సీట్ల కంటే ఇంకా మిగిలి ఉన్నాయని, వాటిని కూడా పూర్తి చేయాలని ఆయన ప్రిన్సిపాల్‌ను కోరారు. 100 సీట్లకు పెంచేందుకు తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని అన్నారు. వాస్తవానికి మంత్రి చేతుల మీదుగా కావాల్సిన కార్యక్రమమని, జహీరా బాద్‌లో ఆలస్యం అవుతుందని తననే ప్రారంభించాలని కోరాడని ఎమ్మెల్యే వివరించారు.



సంగుపేట కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూమోహన్

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...

రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బాబూమోహన్ పంపిణీ చేసారు. వట్‌పల్లి, అల్లాదుర్గం మండలాలకు చెందిన 8 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమలలో డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్నపాటిల్, మార్కెట్ చైర్మన్‌లు డీబీ నాగభూషణం, యేసయ్య, కమ్రొద్దీన్, ఎంపీపీ అధ్యక్షులు సీహెచ్.విజయలక్ష్మి, మమత, డీసీసీబీ మాజీ ఉపాధ్యా క్షులు పి.జైపాల్‌రెడ్డి, ఎంపీడీఓ కరుణశీల, తహసీల్దారు నాగేశ్వర రావు, సర్పంచ్ మాణెమ్మ, వ్యవ సాయ శాఖ ఏడీఏ శ్రీలత, మార్కెట్ వైస్‌చైర్మన్ రత్నమ్మ, ఆత్మకమిటీ చైర్మన్ లక్ష్మికాంత రెడ్డి, ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ ఖాదిరాబాద్ రమేశ్, మాజీ ఎంపీపీ ఉపాధ్యాక్షులు జి.లింగాగౌడ్, వీరప్ప, మండల పార్టీ అధ్యక్షులు యూసూఫ్, విఠల్, వీరారెడ్డి, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షులు సీహెచ్.వెంకటేశం యువత విభాగం అధ్యక్షులు రవీంద్రగౌడ్ తో పాటు పార్టీ నాయ కులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి
అంశం: సబ్సిడీ గొర్రెల పంపిణీ
పశువైద్యాధికారి, రాయికోడ్



మండలంలో సబ్సిడీ గొర్రెల పంపిణీ కొనసాగుతోందని మండల పశువైద్యా ధికారి డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొర్రెల యూనిట్ల లబ్ధిదారులకు సంబంధించి సోమవారం ఆయన 'సాక్షి'కి పలు అంశాలను వివరించారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని గొల్ల కురుమ సంఘాలు ఉన్నాయి?
జవాబు: మండలంలో 30 గొల్ల కురుమ సంఘాలు ఉన్నాయి.
ప్రశ్న: మండలానికి ఎన్ని గొర్రెల యూనిట్లు మంజూర య్యాయి?
జవాబు: మండలానికి మొదటి విడతలో భాగంగా 960 గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి.
ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని గొర్రెల యూనిట్లను లబ్ధిదారులకు అందించారు?
జవాబు: ఇప్పటి వరకు 191 గొర్రెల యూనిట్లను అందించాం.
ప్రశ్న: సబ్సిడీపై అందజేస్తున్న గొర్రెలు మృత్యువాత పడుతు న్నాయంట వాస్తవమేనా?
జవాబు: పలువురు లబ్ధిదారులు గొర్రెలు మృత్యువాత పడుతు న్నాయని మా దృష్టికి తెచ్చారు. వైరస్‌ల వ్యాప్తిపై అప్ర మత్తంగా ఉండాలని సూచించాం.
ప్రశ్న: సబ్సిడీ గొర్రెల పథకం ఎలా ఉంది?
జవాబు: ఇప్పటి వరకు బాగానే ఉంది. అధికారుల ఆదేశాల మేరకు ప్రణాళికలో గొర్రెల యూనిట్లను అందజేస్తు న్నాం.
ప్రశ్న: గొర్రెలను ఎక్కడి నుంచి తెచ్చిస్తున్నారు?
జవాబు: కర్ణాటక రాష్ట్రం నుంచి, గుంటూరు జిల్లా నుంచి తెప్పి స్తున్నాం.

– రాయికోడ్(అందోల్)

కంకోల్ చౌరస్తాలో కల్వర్టు ఏర్పాటు చేయాలి

వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు రమేశ్



మునిపల్లి(అందోల్): మండలంలోని కంకోల్ చౌరస్తాలో కల్వర్టును త్వరితగతన ఏర్పాటు చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు రమేశ్ అధికారులను కోరారు. చౌరస్తా నుంచి తాటిపల్లి వెళ్లె దారిలో కల్వర్టు వేస్తమాని వదిలే శారని అన్నారు. మండలంలోని 16 గ్రామా లతో పాటు నారాయణఖేడ్ వైపు వెళ్లడానికి రాకుండా రోడ్డుకు అడ్డంగా గుంతలు తీసి వదిలేశారని అరోపించారు. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని అరోపించారు.

స్థానిక నాయకత్వ సాధనే లక్ష్యం

ఆత్మగౌరవ కమిటీ అధ్యక్షుడు వీరభద్రరావ్

వట్‌పల్లి(అందోల్): స్థానిక నాయకత్వ సాధనే లక్ష్యంగా అందోల్ నియోజకవర్గ ఆత్మగౌరవ కమిటీ పనిచేస్తుందని అందోల్ నియోజకవర్గ ఆత్మగౌరవ కమిటీ అధ్యక్షుడు వీరభ ద్రరావ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన వట్‌ప ల్లిలో ఆత్మ గౌరవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడతూ గత 30 సంవత్సరాల పాలనలో స్థానికేతరులే అందోల్ నియోజకవర్గాన్ని ఏళుతున్నారన్నా రు.దీంతో వారు ఎన్నికల సమయంలో ఓట్ల పై దృష్టి పెట్టినం తరగా గెలిచాక ప్రజా సమస్యలపై దృష్టి సారించక నియో జక వర్గ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నా రని ఆయన అన్నారు. స్థానిక నాయకులను ఎన్నుకున్న ట్లయితే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతయన్నారు. అందుకోసం నియోజకవర్గ ప్రజలు, నాయకులు ఏకతటిపైకి వచ్చి స్థానికేతర పాలనను వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. దీని కొరకు సెప్టెంబర్ 18 వట్‌పల్లిలో నియోజకవర్గ ఆత్మగౌరవ కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వ హించి గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమా వేశానికి యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావల న్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెద్దన్న, నర్సింహారెడ్డి, మొగులయ్య, జెన్నయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీరభద్రరావ్

హలో సాక్షి..
నారాయణఖేడ్ : 90101 44464,
కల్హేర్: 9440776920,
కంగ్టి: 9949849058,
మనూరు: 9951186858
సిర్గాపూర్: 8500054745

సాక్షి సంగారెడ్డి
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్– మాసాన్‌పల్లి రోడ్డు మార్గంలో నీలం వాగు వద్ద విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. వాగు వద్ద కొత్తగా హైలెవల్ వంతెన నిర్మాణం పనులు చేపట్టడంతో రోడ్డు ఎత్తు పెంచారు. రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నుంచి ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు పూర్తిగా కిందికి వేలడుతున్నాయి. వాహనదారులకు విద్యుత్ ప్రమాదం పోంచి ఉంది. రోడ్డు పక్కన విద్యుత్ లైన్ ఎత్తు పెంచి ప్రమాదలు జరుగకుండా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు చేపట్టాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

అంతరపంట.. నష్టాలకు అడ్డుకట్ట

పెరిగిన అంతరపంటల సాగు విస్తీర్ణం

నారాయణఖేడ్:

నష్టాల నుంచి బయట పడేందుకు రైతులు అంతర పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. ఖేడ్ నియోజకవర్గంలో అధికంగా చెల్క, రాళ్ల, ఎర్రమట్టి నేలలున్నాయి. కొంత మేరే నల్లరేగడి నేలలున్నాయి. నల్లరేగడి నేలల్లో పంటసాగుకు ఇబ్బందులు లేకపోయినా ఇతర నేలల్లో సరియైన దిగుబడులు రాని పరిస్థితి. అధిక వర్షాలు కురిస్తే నల్లరేగడి నేలల్లో పంటలు దెబ్బతింటాయి. ఈ సమస్య నుంచి గట్టేక్కేందుకు రైతులు అంతర పంటల వైపు దృష్టి సారిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఈ పద్ధతి మరింతగా విస్తరించింది.

ఒక పంట పోతే మరోపంటతో మేలు..

అంతర్ పంటలతో ఒక పంటను నష్టపోయినా మరో పంటతో లబ్ధి చేకూరే అవకాశాలున్నాయి. ఈ రకమైన సాగును వ్యవసాయ అధికారులు ప్రోత్సహిస్తున్నారు. జొన్న పంటలో అంతర పంటలుగా కంది, మినుము, పెసర, కంది పంటలో మినుము, పెసర, పత్తి పంటలో అంతర పంట గా, కంది, మినుము, సోయా లో కంది, జొన్నలో పొద్దుతిరుతుడు పంట, మొక్కజొన్నలో పొద్దు తిరుగుడు, ఇతర పంటలు వేయాలని సూచిస్తున్నారు. పప్పు దాన్యాల్లో ఇతర పంటలు, బొబ్బెర్లు, నువ్వులు, నల్లకుసుమ, తెల్లకుసుమ వంటి పలు పంటలను అంతర పంటలుగా రైతులు సాగు చేస్తున్నారు. దీంతో ఓ పంట దిగుబడులు తగ్గినా, చీడపీడల బెడదతో పంట దెబ్బతిన్నా మరో పంటతో ఆ నష్టాన్ని పూడ్చుకొనే విధంగా రైతులు ఆలోచిస్తున్నారు. మరోవైపు మార్కెట్లో ఓ పంటకు ధర లేకున్నా మరో పంటకు ధర రావడంతో ఆ నష్టాలనూ పూడ్చుకోవచ్చు.

పత్తి పంటలో అంతర పంటగా వేసిన కంది సాళ్లు.



ఈ ప్రాంతంలో వర్షాధారంగా అధికంగా సాగు జరుగుతుండడంతో రైతులు అంతర పంటలు వేస్తున్నారు. డివిజన్‌లో జొన్న 3,764హెక్టార్లలో, మక్క 4,018, పెసర 11,532, మినుము 6,171, కంది 9,884, సోయా 7,742, పత్తి 17,025 హెక్టార్లలో రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో మెజార్టీ భాగం అంతర పంటల సాగే ఉంటుంది.

రాష్ట్రం వచ్చాక ఆగని మరణాలు

- నేడు ఖేడ్‌కు నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాక
- రామకృష్ణ మరణానికి ప్రభుత్వానిదే బాధ్యత
- జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఇస్తారి మహేష్ రామ్

నారాయణఖేడ్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించాక కూడా నిరుద్యోగుల మరణాలు ఆగడం లేదని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇస్తారి మహేష్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణఖేడ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగి రామకృష్ణ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ కోటూరి మానవతారాయ్ మంగళవారం నారాయణఖేడ్ రానున్నారని తెలిపారు. రామకృష్ణ కుటుంబాన్ని ఆయన పరామర్శించనున్నట్లు చెప్పారు. డీఎస్సీ ప్రకటన వెలువడకపోవడంతో మనస్తాపంతో మృతి చెందిన రామకృష్ణ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలన్నారు. రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ కోసం నిరుద్యోగులు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల బాధలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. రాష్ట్రం వస్తే నిరుద్యోగుల బతుకులు మారుతాయని అని చెప్పిన మాటలు నీటి మూటల్లాగే మిగిలాయన్నారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ అశోక్‌రెడ్డి, జిల్లా సభ్యులు నాయికోటి అమేర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దత్తు రెడ్డి, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్

న్యూస్ బాక్స్

వేలిముద్రలు రాక...రేషన్ అందక

వృద్ధుల ఆందోళన

నారాయణఖేడ్: వేలిముద్రలు రాకపోవడంతో రేషన్ సరుకులు ఇవ్వడం లేదని పలువురు వృద్ధులు తహశీల్దార్ తారాసింగ్‌కు విన్నవించారు. నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేట్‌తోపాటు, పట్టణంలోని పలు వార్డులకు చెందిన వృద్ధులు సోమవారం కార్యాలయంలో తహశీల్దార్‌ను కలిశారు. సరుకుల కోసం నిత్యం రేషన్ షాపులకు వెళ్తున్నామని తెలిపారు. తమ వేలిముద్రలు రాకపోవడంతో రేషన్ సరుకులు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెల పూర్తి కావచ్చిందని, తమ రేషన్ సరుకులు రద్దయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన చెందారు. స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ వేలిముద్రలు ఈనెలాఖరు వరకు తీసుకోనేందుకు అవకాశం ఉందన్నారు. మిగిలిపోయిన వారు ఉంటే వారి కోసం ఉన్నతాధికారులకు నివేదించి, మరి కొన్నిరోజులు గడువు కోరనున్నట్టు చెప్పారు. సరుకులు నష్టపోకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈక్రమంలోనే మంగల్‌పేట్ రేషన్ డీలర్‌కు ఈ విషయాన్ని ఫోన్లో తహశీల్దార్ తెలిపారు.

వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

సిర్గాపూర్(నారాయణఖేడ్): సిర్గాపూర్–వాసర్ మధ్య నిర్మిస్తున్న వంతెన పనులను సోమవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పరిశీలించారు. వంతెన పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వంతెన పనులను పరిశీలించిన అనంతరం కాంట్రాక్టర్ మోహిద్‌ఖాన్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. నాణ్యతతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక మత్తడి కాలువను పరిశీలించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, స్థానిక ఎంపీటీసీ రాజ్‌కుమార్, నాయకులు బాలయ్య, రాములు, నర్సాగౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

సీపీఎస్ అంతమే..ఉపాధ్యాయుల పంతం



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

- పోస్టర్ ఆవిష్కరణ
- సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం : యూఎస్‌పీఎస్

సిర్గాపూర్(నారాయణఖేడ్) : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉపాధ్యాయులంతా ఐక్యంగా పోరాడాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి నాయకులు కోరారు. మండంలోని కడ్పల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం ఏర్పాటైన కార్యక్రమంలో ఉపాధ్యాయ సాముహిక సెలవుకు సంబంధించిన గోడపత్రికను టీపీటీఎఫ్, టీపీయూస్, యూటీఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ మాట్లాడారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేయనున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులంతా జిల్లా కేంద్రంలో జరిగే దీక్షలో పాల్గొనాలని కోరారు. అనంతరం కడ్పల్ హైస్కూల్ ఉపాధ్యాయులు 1న సెలవు కోరుతూ హెచ్ఎమ్ శంకర్ కు సెలవు పత్రం అందజేసారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈఏ మండలాధ్యక్షుడు సి.హెచ్.రాములు, ప్రధానకార్యదర్శి శివకుమార్, యూటీఎఫ్ మండల ఉపాధక్షురాలు రమాదేవి, టీపీటీఎఫ్ జనరల్ సెక్రటరి ఈర్యానాయక్ ఉపాధ్యాయులు కాశీరాం, రాజుదాస్, సతీష్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నీటి సమస్య తీర్చాలి



కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మీరాఖన్‌పేట ఎస్సీ కాలనీ నీటి సమస్య అల్లాడుతుంది. మంచి నీటి పథకం బోరు ఉన్నా తరుచుగా విద్యుత్ మోటర్ కాలిపోతుంది. దీంతో కాలనీకి సరిపోయేంత నీళ్లు వస్తలేవు. విద్యుత్ మోటర్‌కు మరమ్మతులు చేసి నీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలి.

– శ్రీనివాస్, మీర్ఖాన్‌పేట, కల్హేర్ మండలం

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

మన నారాయణఖేడ్
సాక్షి సంగారెడ్డి
మంగళవారం | ఆగస్టు | 29 | 2017

వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఫిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

కంగ్టిలో 20 మిల్లీ మీటర్ల వర్షపాతం

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలో సోమవారం 20 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దార్ రాజయ్య తెలిపారు. మండలంలో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలకు జలకళ వచ్చింది. జూన్‌లో కురిసిన వర్షాలకు చెరువుల్లో కొంత మేర నీరు చేరగా జులైలో సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదు. ఈ నెలలో సాధారణ వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. దామర్‌గిద్దా కాకివాగు ప్రాజెక్టు ఇప్పటికే నిండి అలుగు పడింది.

గోడ పత్రిక ఆవిష్కరణ

కల్హేర్(నారాయణఖేడ్): సీపీఎస్ విధానం రద్దు కోసం సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవు గోడపత్రికను సోమవారం కల్హేర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఒకటో తేదీన కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాలో ఉపాధ్యయులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు గోవింద్, సమద్, చంద్రశేఖర్‌గౌడ్, వెంకటేశ్, విజయ్‌భాస్కర్, సతీష్ పాల్గొన్నారు.

వాటర్‌సప్లై కార్మికుల ధర్నా

అర్ధరాత్రి నుంచి విధుల బహిష్కరణ

నారాయణఖేడ్: కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వాటర్‌సప్‌లై కార్మికులు సోమవారం నారాయణఖేడ్ ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డివిజన్ కార్యదర్శి చిరంజీవి, నాయకులు నిజామొద్దీన్, జగ్గుపటేల్ మాట్లాడారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మార్చి, జూన్‌లో ఈఎస్ఐ, పీఎఫ్ ఇస్తామని ఈఈ, డిప్యూటీ ఈఈల ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో సమావేశం నిర్వహించి హామీ ఇచ్చారని అన్నారు. సోమవారం అర్ధరాత్రి 12గంటల నుంచి విధులను బహిష్కరించి నిరసన తెలపనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజన్న, భీమన్న, మిట్టునాయక్, సురేష్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



ఖేడ్‌లో భారీ వర్షం

నారాయణఖేడ్: డివిజన్‌లో భారీ వర్షం కురిసింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు భారీ వర్షం నమోదైంది. మండలంలో 35.2 మి.మీటర్లుగా నమోదైనట్టుగా తహశీల్దార్ తారాసింగ్ తెలిపారు. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పత్తి చేలల్లో నీళ్ల చేరాయి. కోత దశలో ఉన్న పెసర, మినుముకు నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జై బోలో గణేశ్ మహరాజ్‌కి..





మార్వాడీగల్లీలో బాలల గణేశ్, మట్టి వినాయకుడితో చిన్నారి సెల్ఫీ

కల్హేర్(నారాయణఖేడ్): గణేష్ నవరాత్రి ఉత్సవాలు కల్హేర్‌లో సోమవారం ఘనంగా కొనసాగాయి. స్థానిక హనుమాన్ మందిరం వద్ద న్యూ ప్రగతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి భక్తులు, చిన్నారులు ప్రత్యేకంగా పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వహకులు జి.రఘువీర్, గంగారాం పాల్గొన్నారు.

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండలంలోని ఖాజాపూర్, కడ్పల్, సిర్గపూర్, నల్లవాగు, వాసర్ గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి.



కల్హేర్: యూత్ ఆధ్వర్యంలో ..



కంగ్టిలో..



దామర్‌గిద్దాలో ..



మనూరులో...



వాసర్‌లో భవానీయూత్ ఆధ్వర్యంలో



బొక్కస్‌గామ యూత్ ఆధ్వర్యంలో..

పట్టణ సమస్యలు వెంటనే పరిష్కరించండి

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పట్టణంలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సూచించారు. ఖేడ్ మేజర్ గ్రామ పంచాయతీలో సోమవారం ఇన్‌చార్జీ సర్పంచ్ నజీబ్ అధ్యక్షతన ఈవో, వార్డు సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం కావడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. మురుగు ఎక్కడా కన్పించకుండా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈవో మిస్కిన్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఎమ్మెల్యే రాక

కంగ్టి(నారాయణఖేడ్): నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మండలంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో పాల్గొననున్నారని పీఆర్ ఏఈ మాధవనాయుడు తెలిపారు. దామర్‌గిద్దా, సర్దార్‌తండా, బోర్గి, చౌకన్‌పల్లి, కంగ్టి, భీంరా, గాజుల్‌పాడ్ గ్రామాల్లో సీసీ రోడ్లను ప్రారంబించనున్నారు.తడ్కల్, ఘన్‌పూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం, ఎడ్లరేగడి తండాలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారని తెలిపారు.

3న ఖేడ్‌లో భోజన కార్మికుల జిల్లా మహాసభ

నారాయణఖేడ్: మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా ప్రథమ మహాసభ సెప్టెంబర్ 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి చిరంజీవి తెలిపారు. పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్ హాల్‌లో సభ జరునుందని పేర్కొన్నారు. జిల్లాలోని కార్మికులు సభకు అత్యధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నిరుద్యోగి మృతికి ప్రభుత్వానిదే బాధ్యత

నారాయణఖేడ్: నిరుద్యోగి మన్నెపు. రామకృష్ణ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎంపీపీ సంజీవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఖేడ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. డీఎస్సీ ప్రకటన రాకపోవడం, ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం చేపట్టకపోవడం మూలంగానే రామకృష్ణ మృతి చెందారని అన్నారు. మృతి చెందిన రామకృష్ణ కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, వినోద్‌పాటిల్, పి.సుధాకర్‌రెడ్డి, సంగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కె.ఏడుకొండలు ఎస్ఐ, కల్హేర్
అంశం : నవరాత్రి ఉత్సవాలు
కల్హేర్(నారాయణఖేడ్)

సాక్షి : నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి బందోబస్తు చేపట్టారు.

ఎస్సై : వినాయక మండపాల నిర్వాహకులతో నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు మూడు రోజులు ముందుగానే సమావేశం ఏర్పాటు చేశాం. డీజే పెట్టకూడదని, శాంతియుతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని సూచించాం. డీజే పెట్టమని నిర్వహకులతో లెటర్ తీసుకున్నాం. నిబంధనలు వివరించాం.

సాక్షి : విగ్రాహాలు ఏర్పాటుకు నిర్వాహకులు ముందస్తు అనుమతి తీసుకున్నారా?

ఎస్సై : 80 వరకు దరఖాస్తులు తీసుకున్నాం.

సాక్షి : డీజే సౌండ్ సిస్టం ఏర్పాటుకు అనుమతులున్నాయా?

ఎస్సై : డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు కోసం ఎట్టిపరిస్థితిలో అనుమతి లేదు. ఎవరైన నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం.

సాక్షి : నిమజ్జనం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై : నిమజ్జనం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం. అర్ధరాత్రి నిమజ్జనం జరుపకుండా సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల లోపు నిమజ్జనం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

సాక్షి : నిర్వహకులకు మీరిచ్చే సందేశం ఏమిటి?

ఎస్సై : మసీదులు, పాఠశాలల వద్ద పగటి పూట మైక్ పెట్టొద్దని సూచించాం



జిన్నారంలోని బస్టాప్ వద్ద పైప్‌లైన్ కోసం పంచాయతీ సిబ్బంది ఏడాది కితం తీసిన గుంత ప్రమాదకరంగా మారింది. గుంతను పూడ్చివేయటం లేదా పైప్‌లైన్ వేయాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

జాతీయ రహదారే అడ్డా!

- అస్తవ్యస్తంగా పార్కింగ్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): జాతీయ రహదారి పార్కింగ్‌లకు అడ్డాగా మారుతోంది. నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్డుపై నుంచే రాకపోకలు సాగిస్తుంటాయి. దానికి తగ్గట్టుగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వాహనాలను పార్కింగ్‌లకు కేరాఫ్‌గా జాతీయ రహదారి తయారవుతోంది. గతంలో అశోక్‌నగర్ ప్రాంతంలో ఆదివారం సంత నిర్వహించేవారు దాంతో అక్కడికి వచ్చే వారు వాహనాలను రోడ్ల పైనే పార్కింగ్ చేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, పోలీస్ అధికారులు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఈ మార్కెట్‌ను రైతు బజార్‌కు తరలించారు. అదే విధంగా నాగులమ్మ దేవాలయం సమీపంలో ఓ బహుళ స్థాయి సూపర్‌మార్కెట్



రోడ్డుపై నిలిపిన వాహనాలు

ఉంది. అక్కడికి వచ్చే వారు దర్జాగా వారి వాహనాలను జాతీయ రహదారిని ఆనుకుని వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. వారు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అనేకమార్లు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిస్తున్నా వారిలో మాత్రం ఎలాంటి మార్పులు రావడంలేదు. మరో పక్క ప్రతి ఆదివారం జాతీయ రహదారిని ఆనుకుని చేపల మార్కెట్‌ను నిర్వహిస్తున్నారు. ఇక్కడకు వచ్చే వారు వాహనాలను జాతీయ రహదారిపైనే పార్కింగ్ చేస్తున్నారు. అశోక్‌నగర్ ప్రాంతంలో నర్సరీ దుకాణదారులు రోడ్లపైనే వారు వ్యాపారాలు చేస్తుండటంతో అక్కడ కూడా నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. నిత్యం వేలాది వాహనాల రాకపోకలు రద్దీగా ఉండే జాతీయ రహదారిపై వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు నిలయంగా మారడంతోపాటు భారీ వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం



పట్టణంలో గతంతో పోల్చుకుంటే ట్రాఫిక్ వ్యవస్థ ఎంతో మెరుగుపడింది. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మార్ట్‌లకు వచ్చే వారు వాహనాలను జాతీయ రహదారిపైనే పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటున్నాం. గతంలో వారికి చలాన్లు సైతం వేయడం జరుగుతుంది. దీనిపై వాహనదారులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటాం.

–వాసు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

న్యూస్ బాక్స్

వినాయక పూజల్లో బీజేపీ నేతలు

పటాన్‌చెరు: పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే టి.నందీశ్వర్‌గౌడ్, బీజేపీ నాయకులు ఆదెల్లి రవీందర్‌లు సోమవారం అమీన్‌పూర్, అశోక్‌నగర్‌లలోని వినాయక మండపాలను సందర్శించి అక్కడ పూజలు చేశారు. స్థానిక బీజేపీ నాయకులు, మండపాల నిర్వాహకులు వారిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా నందీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటు వినాయక పూజలు చేస్తున్నట్లు చెప్పారు.



పూజల్లో పాల్గొన్న నాయకులు

నేడు ఈపీఎఫ్ అవగాహన సదస్సు

పటాన్‌చెరు టౌన్: భారతీయ కిసాన్ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం ఈపీఎఫ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీఎంఎస్ జిల్లా కార్యదర్శి విజయ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి కేంద్ర ట్రస్ట్ మెంబర్ జగదీశ్వర్ రావు, కేంద్ర వర్కర్స్ ఎద్యుకేషన్ బోర్డు చైర్మన్ లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో జరిగే ఈ సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో ఈపీఎఫ్, భవిష్యనిధి వడ్డీ, పెన్షన్, లోన్,విత్‌డ్రా తదితర అంశాల పై అవగాహన కల్పిస్తారని అన్నారు.

వెనుకబడిన వారికి ప్రాధాన్యత కల్పించాలి

జిన్నారం(పటాన్‌చెరు): సైనిక బలగాల నియామకాల్లో వెనకబడిన వారికి ప్రాధాన్యతను కల్పించాలని, ఈ విషయంలో తాము పీఎం మోదీకి లెటర్ల ద్వారా విన్నవించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల యాదవ సంఘం యువత అధ్యక్షుడు సుధాకర్‌యాదవ్ తెలిపారు. సైనిక బలగాల ఉద్యోగుల్లో వెనుకబడిన వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ జిన్నారం మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో 50మంది సంఘం నాయకులు పీఎం మోదీకి లెటర్‌ను పంపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ పీఎంగా ఉన్న సమయం కంటే ముందుగా వెనకబడిన తరగుతులవారికి సైనిక బలగాల్లో ఉద్యోగాలు కల్పించే జీఓ ఉండేదన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

అభివృద్ధిలో పరిశ్రమలు భాగస్వాములు కావాలి

జిన్నారం(పటాన్‌చెరు):

గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమలు కూడా భాగస్వాములు కావాలని గుమ్మడిదల సర్పంచ్ ఇందెల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అప్పుడే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. గుమ్మడిదలలోని కుర్మబస్తీలో 700ల మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టేందుకు హానర్ డ్రగ్స్ పరిశ్రమ యాజమాన్యం ముందుకు వచ్చింది. సోమవారం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక సర్పంచ్ సురేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డిలు శంకుస్థాపన చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చిన హానర్ ల్యాబ్స్ పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు చెప్పారు. హానర్ డ్రగ్స్ పరిశ్రమ స్ఫూర్తితో మరిన్ని పరిశ్రమలు కూడా గ్రామాల అభివృద్ధికి నిధులు ఖర్చు చేయాలని కోరారు. గ్రామాల్లో పంచాయతీలకు వచ్చే నిధులు తక్కువగా ఉన్నాయని, దీన్నిదృష్టిలో ఉంచుకొని పరిశ్రమలు కూడా గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. సీఎస్ఆర్ నిధులను గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో హానర్ డ్రగ్స్ పరిశ్రమ అసిస్టెంట్ మేనేజర్ దుర్గాప్రసాద్‌రావు, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డి, కుమార్‌గౌడ్, రవికాంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రమేశ్, ధర్మారెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

మండల సమావేశం బహిష్కరణ

పటాన్‌చెరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని సభ్యులంతా కలిసి బహిష్కరించారు. సోమవారం పటాన్‌చెరు సర్వసభ్య సమావేశం మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ సమక్షంలో ప్రారంభమైంది. కొద్ది సేపు అధికారులతో సమీక్ష కొనసాగుతుండగానే ఎంపీటీసీ సభ్యులు కొందరు పార్టీలకు అతీతంగా తమ నిరసన వ్యక్తం చేశారు. నిధుల్లేక ఎలాంటి అభివృద్ధి చేయలేకపోతున్నామన్నారు. గ్రామాల్లో తిరగలేని పరిస్థితి ఉందని ఎంపీటీసీ సభ్యులు గాయత్రి, బోయిని బాల్‌రాజ్, కొల్లురు మల్లేష్‌లతో మరికొంత మంది తమ వాదన వినిపించారు. దాంతో సర్పంచ్‌లు కూడ తమ ఆవేదన వ్యక్తం చేశారు. అంతా కలిసి సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కూడ సభ్యులతో ఏకీభవించారు. వారి నిరసనను వారించే ప్రయత్నం చేస్తూనే వారికి సహరించడంతో సభ్యులంతా కలిసి బయటకు వచ్చేశారు. కొందరు ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీ కార్యాలయానికి తాళం వేశారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. గత సర్వసభ్య సమావేశంలోనూ నిధుల విడుదల కావడం లేదనే సమస్యను లేవనెత్తామని గుర్తు చేశారు. ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులను విడుదల చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులు

లోకల్ వాయిస్

అధికారులు స్పందించాలి



పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని చిట్కుల్ వ డ్డెర, జీటీఎన్ కాలనీలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా మా రాయి. రోడ్లు మొ త్తం గుంతలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.కొన్నిసార్లు ద్విచక్రవాహనదారు లు అదుపు తప్పి పడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

–నర్సింహ, స్థానికుడు



వెండితెర



లై:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక:
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
జయ జానకి నాయక:
సంగీత(రామచంద్రాపురం)
ఫిదా:
జ్యోతి 70ఎం.ఎం.
జయ జానకి నాయక:
జ్యోతి(బొల్లారం)




'విద్యుత్' అమరులకు నివాళులు

విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ 2000 సంవత్సరంలో పోలీసు కాల్పుల్లో మరణించిన కార్యకర్తలకు సీపీఎం నాయకులు సోమవారం నివాళులర్పించారు. సీపీఎం కార్యాలయంలో జరిగిన సంస్మరణలో పలువురు నేతలు పాల్గొన్నారు.
-పటాన్‌చెరుటౌన్

న్యూస్ బాక్స్

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి


అరుణ్ కుమార్(ఫైల్)

పటాన్‌చెరు టౌన్ :అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఓపోలీసు కానిస్టేబుల్ సోమవారం మృతిచెందాడు.వివరాల్లోకి వెళ్లితే నారాయణఖేడ్ మండలం సంజీవరాజు పేటకు చెందిన బి.అరుణ్ కుమార్(42) 1992లో పోలీసు కానిస్టేబుల్‌గా విధులో చేరాడు.ఈ క్రమంలో రెండు నెలల క్రితం ఆనారోగ్యంతో హైదరాబాద్‌లో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతిచెందాడు. ఇతనికి ఒక కుమారుడు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

సదాశివపేట: కామర్స్ విద్యార్థుల్లో పోటీతత్వం పెరగినప్పుడే అద్భుతమైన ఫలితాలు సాధించగలుగుతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ లచ్చయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో కామర్స్ విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ పోటీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కామర్స్ రంగంలో చాల మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని కామర్స్ విద్యార్థులు సద్వినియోగించుకోవాలన్నారు. గ్రూప్ డిస్కషన్ ద్వారా సబ్జెక్ట్‌పై అవగాహన పెంచుకోని మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కామర్స్ విభాగపు హెచ్‌ఓడీ జ్యోతి , గ్రూప్ డిస్కషన్ కార్యక్రమ నిర్వాహకుడు శ్రీనివాస్, అధ్యాపకులు రామచంద్రం, జగదీశ్వర్, చంద్రశేఖర్, శివకుమార్, కృష్ణప్రియ, సావిద్య, లక్ష్మన్, వంశీప్రియదర్శినిలు పాల్గొన్నారు. కాగా గ్రూప్ డిస్కషన్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఆకాంక్ష, శ్వేత, జహంగీర్‌బేగం, జగన్, పృథ్వీరాజ్ లను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అభినందించారు.

వాడవాడలా గణపయ్యకు పూజలు




గడ్డపోతారంలో మట్టి వినాయకుడి సన్నిధిలో ప్రకాశ్‌చారి తదితరులు, బొంతపల్లిలో..





పూజలు నిర్వహిస్తున్న భక్తులు, ప్రత్యేక అలంకరణలో గణేష్‌గడ్డ స్వామివారు, హోమం నిర్వహిస్తున్న అర్చకులు

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయకుడి మంటపాలవద్ద సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని గడ్డపోతారంగ్రామంలో పులిగిళ్ల ఫౌండేషన్ అధ్యక్షులు ప్రకాశ్‌చారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. వినాయకుడి కృపతలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రకాశ్‌చారి ఆకాంక్షించారు. బొల్లారంలో ఎంపీపీ రవీందర్‌రెడ్డి వినాయకుడి మంటపాలను సందర్శించారు. స్వామివారి సన్నిధిలో నిర్వహించిన పలు పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

గుమ్మడిదలలో..

గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి గ్రామంలోని వీరభద్ర నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి సన్నిధిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దెరాజు కుటుంబ సమేతంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వయంగా భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గిద్దెరాజు నిర్వహకులకు సూచించారు.

పటాన్‌చెరు టౌన్:మండల పరిధిలోని చిట్కుల్ వడ్డెర కాలనీ గణేషుని మండపం వద్ద జెడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్ గౌడ్ పూజలు నిర్వహించారు. రుద్రారం గ్రామం గణేష్‌గడ్డ ఆలయం సోమవారం ఉదయం 6గంటల నుంచే భక్తులతో కిటకిటలాడింది. హోమం, ప్రత్యేక అర్చనలు పంచామృతం అభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

డీఎస్సీ నిర్వహించాలి

కొండాపూర్(సంగారెడ్డి):

కొత్త జిల్లాల ప్రకారంగా డీఎస్సీని నిర్వహించాలని నూతన జిల్లాల డీఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెన్నం అనిల్‌రెడ్డి డిమాండ్ చేశారు. వెనుకబడిన సరిహద్దు జిల్లాల అభ్యర్థులందరికి న్యాయం చేయాలన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ప్రకటన రాకపోవడంతోనే నెల రోజులుగా సరిగ్గా అన్నం తినకుండా అనారోగ్యంతో నారాయణఖేడ్‌లో మృతి చెందిన రామకృష్ణది ప్రభుత్వ హత్యేనన్నారు.అదిగో డీఎస్సీ, ఇదిగో డీఎస్సీ అంటూ ప్రభుత్వం కాలయాపన చేయడం కారణంగా ఎంతో మంది నిరుద్యోగులు డీఎస్సీ ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారన్నారు.అనంతరం విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా డీఎస్సీని నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. మహేష్, మక్సూద్,రాములు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం పద్మావతి విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుంచి బుధవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు. రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

వంటగ్యాస్ సమాచారం

పటాన్‌చెరు టౌన్ :పటాన్‌చెరు పట్టణంలోని హెచ్‌పీ వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి ఒక్క రోజులోనే సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ తెలిపారు.ట్రాన్స్‌పోర్టు ద్వారా 24 గంటల సమయం పడుతుందని చెప్పారు.గ్యాస్ బుకింగ్‌కు 9666023456 ను సంప్రదించాలని తెలిపారు.సమస్యలు ఉంటే 08455-242865 కు సంప్రదించాలని ఆయన వినియోగదారులకు సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పటాన్‌చెరు టౌన్ :రామచంద్రాపురం 132/33 కేవీ ఉప కేంద్రంలో మరమ్మతులు చేస్తున్నందున మంగళవారం విద్యుత్ సరఫరాను ఉదయం 7 నుండి 11 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఏఈ అశోక్ తెలిపారు. పటాన్‌చెరు, ఆశోక్‌నగర్, రామచంద్రాపురంలో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయయంలో ప్రజలు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

ఇంటర్వ్యూ



అంశం: నిమజ్జనం బందోబస్తు
సీతారామ్
డీఎస్పీ



ప్రశ్న: గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారా?
జవాబు : పది రోజులు ముందు నుంచే చర్యలు చేపట్టాం.ప్రతి మండప నిర్వాహకుల వివరాలు సేకరించాం.
ప్రశ్న :నిమజ్జనానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?
జవాబు : విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించాం. విగ్రహాలను నిమజ్జనం చేసే వారు ముందుగా పోలీసులకు సమాచారమివ్వాలి.
ప్రశ్న : నవరాత్రుల సందర్భంగా బందోబస్తు చర్యలేమి ?
జవాబు : ప్రతి గ్రామానికి ముగ్గురు పోలీసులను ఏర్పాటు చేశాం.ప్రతి రోజు మండపాల వద్దకు వెళ్లి అక్కడ నిర్వాహకులతో మాట్లాడి ఏవైన సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వాలి అని చెప్పాం.
ప్రశ్న : చెక్ పోస్టులు ఏర్పాటు చేశారా ?
జవాబు :గణేష్ ఉత్సవాలు, 2న బక్రీద్ పర్వదినం సందర్భంగా ముత్తంగి, దౌల్తాబాద్, బొంతపల్లి మూడు చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం. వంద మంది పోలీసులను బందోబస్తు నిర్వహిస్తున్నారు.
ప్రశ్న :గణేష్ నిమజ్జనం ఎప్పటిలోగా జరుపుకోవాలి ?
జవాబు :సెప్టెంబర్ 5 లోపు జరుపుకోవాలి.ఈ విషయాని గణేష్ మండప నిర్యాహకులకు తెలియజేశాం.
ప్రశ్న : ప్రజలకు మీరేచ్చే సూచన,సలహాలేమిటి?
జవాబు :గణేష్ నిమజ్జనం శాంతియుత,ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మండపం ఏర్పాటు సమయం నుండి నిమజ్జనం వరకు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే మండప నిర్వాహకులకు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. గణేషుని శోభాయాత్ర మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభించి రాత్రి 10 గంటల వరకు ముగించుకోవాలి.
-పటాన్‌చెరు టౌన్

హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశివపేట:9705347294
సదాశివపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021





సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వెనుక ఉన్న ప్రధాన మురుగు కాలువకు పైకప్పు లేదు. దీంతో మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. పశువులు కాలువలో పడుతున్నాయి. కాలనీ పరిధి లోని చెత్తను కాలువ వద్ద వేయడంతో వర్షానికి దుర్గంధం వెదజల్లుతోంది. అధికారులు చర్యలు చేపట్టాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

సన్న బియ్యం ఏవీ?

- నాలుగు నెలలైనా అమలుకు నోచుకోని ప్రభుత్వ హామీ
- పౌష్టికాహారం లేక అంగన్‌వాడీ చిన్నారుల ఇబ్బందులు



నందికంది కేంద్రంలో దొడ్డు బియ్యంతో భోజనం చేస్తున్న చిన్నారులు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఎదుగుదలకు అంగన్వాడీల నుంచి నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందిస్తామని ప్రభుత్వం నాలుగు నెలల క్రితం ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు. ఏప్రిల్ నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ ఆ ఊసే ఎత్తడం లేదు.దీంతో వారికీ రేషన్ బియ్యంతోనే సరిపెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.సదాశివపేట మండల, పట్టణ పరిధిలో 86 సాధారణ అంగన్ వాడీ కేంద్రాలు, 3 మినీ అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 1,391 మంది చిన్నారులు, 756మంది గర్భిణులు, 632మంది బాలింతలు ఉన్నారు.ఇటీవల ప్రభుత్వం ప్రగతిభవన్‌లో అంగన్ వాడి టీచర్లతో నిర్వహించిన సమావేశంలో రాష్టంలోని ప్రతి అంగన్ వాడీ కేంద్రానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. అయితే నాలుగునెలలు కావొస్తున్నా నేటికీ అంగన్ వాడీ కేంద్రాలకు సన్న బియ్యం రాలేదు. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు రేషన్ షాపుల ద్వారా వచ్చే దొడ్డు బియ్యంతోనే సర్దుకుంటున్నారు. 7నెలలనుంచి మూడేళ్ల చిన్నారులకు నెలకు 2.5కేజీల బాలామృతం ప్యాకెట్ తోపాటుగా నెలకు 16గుడ్లను అందిస్తున్నారు. అంగన్‌వాడీ చిన్నారులకు ప్రతిరోజూ ఒక్కో చిన్నారికి 75గ్రాముల బియ్యం, 15గ్రాముల పప్పు, 5గ్రాముల నూనె, ప్రతిరోజూ ఒక్క గుడ్డు, 20గ్రాముల స్నాక్స్, 25గ్రాముల కూరగాయల చొప్పున వండిపెడుతున్నారు.ఆరోగ్యలక్ష్మి కింద బాలింతలకు, గర్భిణులకు ప్రతి రోజు ఒక్కరికి150గ్రాముల బియ్యం, 30గ్రాముల పప్పు, 16గ్రాముల నూనె, 50గ్రాముల కూరగాయల చొప్పున వండి పెడుతున్నారు. అలాగే ప్రతి రోజు 250మిల్లి లీటర్ల పాలతో పాటుగా వారానికి రెండుసార్లు పెరుగు, ప్రతి బుధవారం రెండు గుడ్లను అందిస్తున్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రం ప్రభుత్వం సన్న బియ్యంతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తోంది. అయితే అంగన్‌వాడీ కేంద్రాల్లోని వారికి మాత్రం దొడ్డు బియ్యంతో కూడిన ఆహారాన్ని అందిస్తే వారికీ పౌష్టికాహారం ఎలా అందుతుందో ప్రభుత్వం ఒక్కసారి మానవత్వంతో ఆలోచించాలని చిన్నారుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

ప్రభుత్వం నుంచి రావడం లేదు



ప్రభుత్వం నుంచి సన్న బియ్యం రాకపోవడంతో ప్రస్తుతం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు దొడ్డుబియ్యంతో భోజనం పెడుతున్నాం.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యంతో కూడిన భోజనం గూర్చి ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

–రేణుక పట్టేటి,సీడీపీఓ

న్యూస్ బాక్స్

వెల్‌నెస్ కేంద్రం పనుల పరిశీలన



సంగారెడ్డి టౌన్: పదిహేను రోజుల్లో వెల్‌నెస్ సెంటర్ పనులు పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కేంద్రప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ సంగారెడ్డికి సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేయనున్న వెల్‌నెస్ సెంటర్ పనులను ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నర్సింలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

సదాశివపేట: కామర్స్ విద్యార్థుల్లో పోటీతత్వం పెరిగినప్పుడే అద్భుతమైన ఫలితాలు సాధించగలుగుతారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ లచ్చయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో కామర్స్ విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్ పోటీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కామర్స్ రంగంలో చాల మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని కామర్స్ విద్యార్థులు సద్వినియోగించుకోవాలన్నారు. గ్రూప్ డిస్కషన్ ద్వారా సబ్జెక్ట్‌పై అవగాహన పెంచుకోని మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కామర్స్ విభాగపు హెచ్ఓడీ జ్యోతి , గ్రూప్ డిస్కషన్ కార్యక్రమ నిర్వాహకుడు శ్రీనివాస్, అధ్యాపకులు రామచంద్రం, జగదీశ్వర్, చంద్రశేఖర్, శివకుమార్, కృష్ణప్రియ, సావిద్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

విద్యుత్ అమరులకు నివాళులు

కొండాపూర్(సంగారెడ్డి): విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీఐటీయూ మం డల కమిటీ సభ్యులు రాంచెందర్ పేర్కొన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరులకు ని వాళులు అర్పించారు. రాంచెందర్ మాట్లాడుతూ రెం డువేల సంవత్సరంలో పెంచిన విద్యుత్ చార్జీలపై శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం అమానుషంగా నాయకులపై కాల్పులు జరిపిందన్నారు.

విమోచనాన్ని అధికారికంగా నిర్వహించాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆయన మాట్లాడారు. ఉద్యమ సమయంలో రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామన్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎందుకు మాట మారుస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎంఐఎం లాంటి మతతత్వ శక్తులకు భయపడి తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరుస్తున్న ముఖ్యమంత్రి ఇకనైనా స్పందించి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలే ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతారన్నారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సతీష్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు ఆంజనేయులుగౌడ్, సత్యనారాయణ, జిలా ఉపాధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, సత్యమ్మ, మాజీ మండల అధ్యక్షుడు మల్లేశం, నాయకులు సంగమేశ్వర్, ప్రశాంత్, కిషోర్‌కుమార్, రామప్ప, కృష్ణగౌడ్,మల్లేశం పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రుణాలు మంజూరు చేయాలి



కొండాపూర్(సంగారెడ్డి): స్వయం ఉపాధి కోసం రెండేళ్ల కితం బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న. ఇప్పటివరకు మంజూరు కాలేదు. ప్రభుత్వం సబ్సిడీపై రుణాలను మంజూరు చేస్తుందని చెబుతుందే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ యువతకు కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి సబ్సిడీ రుణాలను విడుదల చేయాలి.

–ఈశ్వర్, మారేపల్లి

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

లై: సితార

జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15

నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

డీఎస్సీ నిర్వహించాలి



మంత్రితో అభ్యర్థులు

కొండాపూర్(సంగారెడ్డి): కొత్త జిల్లాల ప్రకారంగా డీఎస్సీని నిర్వహించాలని నూతన జిల్లాల డీఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెన్నం అనిల్‌రెడ్డి డిమాండ్ చేశారు. వెనుకబడిన సరిహద్దు జిల్లాల అభ్యర్థులందరికి న్యాయం చేయాలన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ప్రకటన రాకపోవడంతోనే నెల రోజులుగా సరిగ్గా అన్నం తినకుండా అనారోగ్యంతో నారాయణఖేడ్‌లో మృతి చెందిన రామకృష్ణది ప్రభుత్వ హత్యేనన్నారు.అదిగో డీఎస్సీ, ఇదిగో డీఎస్సీ అంటూ ప్రభుత్వం కాలయాపన చేయడం కారణంగా ఎంతో మంది నిరుద్యోగులు డీఎస్సీ ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారన్నారు.అనంతరం విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా డీఎస్సీని నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. మహేష్, మక్సూద్,రాములు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల ప్రదర్శన



సంగారెడ్డి క్రైం:ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం సంగారెడ్డి పట్టణంలో జానపద కళాకారులు ఐబీ అతిథి గృహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో కళాకారులు వారి కళలను ప్రదర్శించారు.



ప్రారంభానికి సిద్ధం

మండల పరిధిలోని పెద్దాపూర్లో రూ.20లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది.కార్యాలయం లోపల సర్పంచ్ ఛాంబర్, సభ్యుల సమావేశం మందిరాన్ని అన్ని హంగులతో ప్రత్యేకంగా నిర్మించారు. -సదాశివపేట రూరల్ (సంగారెడ్డి)

కాలువలు శుభ్రం చేయించాలి

డయల్ 'యువర్ కమిషనర్'కు ప్రజల ఫిర్యాదు

సంగారెడ్డి టౌన్ : పట్టణంలోని వీరభద్ర నగర్ పరిధిలో మురుగు కాలువ జామ్ అయిందని, వెంటనే శుభ్రం చేయించాలని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్ కార్యక్రమం సోమవారం పరిష్కారం సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఫోన్ ఇన్ లో మున్సిపల్ కమిషనర్ కుమారస్వామి పట్టణ ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత అధికారులను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. శివాజీ నగర్ పరిధిలో వీధి దీపాలు వెలగడం లేదని మరమ్మతులు చేపట్టి కొత్త లైట్లు వేయించాలని కాలనీవాసి రఘు రామ్ కోరారు . బాలాజీనగర్ పరిధిలో మురుగు కాలువను వెంటనే శుభ్రం చేయించాలని నర్సిములు తెలిపారు . గణేష్ నగర్ పరిధిలోని బ్యూటీ పార్లర్ వద్ద నూతన డ్రెయిన్ నిర్మించాలని సాయి కృష్ణ కోరారు . కేశవరెడ్డి పాఠశాల వద్ద స్ట్రీట్ లైట్ వెలగడంలేదని కొత్తది వేయాలని కానీవాసులు కోరారు. నవోదయ కాలనీ పరిధిలో లైటు తోపాటు రోడ్డు వేయించాలని స్థానికులు కోరారు . సాయినగర్ పరిధిలో సీసీ రోడ్డు వేయించాలని లక్ష్మణ్ కోరారు. బృందావన్ కాలనీ పరిధిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రాంచందర్ ఫిర్యాదు చేశారు.బాలాజీ నగర్ లో మంచినీరు రావడం లేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగాగా ఉన్నందున రోడ్లు వేయించాలని కాలనీవాసి విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. 21వ వార్డులో రోడ్లు గుంతలు పడి ఇబ్బందికరంగా ఉన్నదని రోడ్లు వేయించాలని వజీర్ బేగ్ కోరారు.

సీసీ రోడ్డు వేయాలి



నీటిలో నిలబడి నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

సంగారెడ్డి టౌన్:రామచంద్రారెడ్డి నగర్ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు గడుస్తునాన్నా మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం పట్టణ కార్యదర్శి యాదవరెడ్డి తదితరులు పేర్కొన్నారు. రోడ్లు గుంతలు పడి ఇబ్బందికరంగా మారిందని వెంటనే కాలనీ పరిధిలో సీసీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నీరు చేరిన చోట కాలనీవాసులతో కలిసి నిలబడి నిరసన వ్యక్తం చేశారు. యాదవరెడ్డి మాట్లాడుతూ కాలనీ సమస్యలపై అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాలనీని అభివృద్ధి చేసి సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులు, పాలకవర్గం చొరవ చూపాలన్నారు.లేని పక్షంలో ప్రజలను ఐక్యం చేసి ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో పట్టణకమిటీ సభ్యులు మహబూబ్‌ఖాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన రోడ్డు

హత్నూర(సంగారెడ్డి):ప్రధాన రహదారిపై కొత్తగా నిర్మిస్తున్న కల్వర్టు సమీపంలో తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కొట్టుకుపోయింది. దీంతోవాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సిరిపుర గ్రామశివారులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జోగిపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై కల్వర్టును నూతనంగా నిర్మించేందుకు గత ఏడాది తవ్వేశారు .కాని నేటికి కల్వర్టు నిర్మాణం పనులు పూర్తి కాకపోవడం వల్ల పక్క నుంచి వేసిన తాత్కాలిక మట్టి రోడ్డు నీరు వరదతో కొట్టుకు పోయింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో స్థానికులు కొంత మంది జేసీబీతో మట్టి వేయడంతో తిరిగి ఇబ్బందిగానే వాహనాలు రాకపోకలు సాగుతున్నాయి. కల్వర్టు నిర్మాణం పనులను సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏడాదిగా పనులు వేగవంతం చేయడం లేదని దీంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.

Zone Guide

30న మున్సిపల్ ప్రత్యేక సమావేశం

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశ మందిరంలో ఈనెల 30న ఉదయం 11 గంటలకు కాంట్రాక్ట్, ఫ్యానల్ కమిటీల ఎన్నిక గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఇస్వాక్ ఆభ్‌ఖాన్ తెలిపారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

కొండాపూర్(సంగారెడ్డి): నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యక్తల సమావేశాన్ని మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ప్రభు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రానున్నారని, కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అమరుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

సదాశివపేట:(సంగారెడ్డి): విద్యుత్ ఆమరవీరుల స్ఫూర్తితో పాలకవర్గాలపై ఉద్యమించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు, సోమవారం పట్టణ సీపీఎం కార్యాలయంలో విద్యుత్ పోరాటంలో మరణించిన అమరులకు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సంస్కరణల్లో భాగంగా ప్రజలపై భారాలు వేసే విధానాలు ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: గ్రంథాలయం



తారాసింగ్
గ్రంథపాలకుడు

ప్రశ్న: గ్రంథాలయంలో ఎలాంటి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి?
జవాబు: భాష నిఘంటువులు, నవలలు, చిన్న పిల్లలకు, నిరుద్యోగులకు సంబంధించిన పుస్తకాలు, దిన, పక్ష, మాస పత్రికలు అందుబాటులో ఉన్నాయి.
ప్రశ్న: ప్రతి రోజు గ్రంథాలయానికి ఎంతమంది పాఠకులు వచ్చి సద్వినియోగించుకుంటున్నారు?
జవాబు: 140 మంది వరకు పాఠకులు వస్తున్నారు
ప్రశ్న: గ్రంథాలయంలో తగినన్ని వసతులు ఉన్నాయా?
జవాబు: సౌకర్యాలు లేవు, కూర్చునేందుకు కర్చీలు స్థలం లేదు, ఉన్న భవనం పుస్తకాలకే సరిపోవడం లేదు, ఉన్న భవనం కూడ వర్షం వస్తే ఊరుస్తోంది. రీడింగ్ రూమ్ ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉంది. మూత్రశాలలు లేక పాఠకులు ఇబ్బంది పడుతున్నారు, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గేటు గోడ కూలింది.
ప్రశ్న: గ్రంథాలయంలో ఎంతమంది సభ్యులు ఉన్నారు, పుస్తకాలు ఎన్ని ఉన్నాయి.
జవాబు: గ్రంథాలయంలో 1096 మంది సభ్యులు ఉండగా అన్ని రకాల పుస్తకాలు 16,119 ఉన్నాయి
ప్రశ్న: పాఠకుల సంఖ్య పెంచుటకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.
జవాబు: పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నిర్వమించి గ్రంథాలయాన్ని సద్వినియోగించుకుంటే పొందే ప్రయోజనాల గురించి వివరించి చైతన్యం చేస్తున్నాం, ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగించుకోవాలి.

-సదాశివపేట(సంగారెడ్డి)